CC-0. In Public Domain

శ్రీకృష్ణావతారం

2

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharati Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri



శ్రీకృష్ణావతారం

ఆంగ్లమూలం: శ్రీరాఘవేశానంద స్వామి
తెలుగు సేత: శ్రీజ్ఞానదానంద స్వామి
చిత్రాలు: పద్మవాసన్

శ్రీ రామకృష్ణ మఠము
మైలాపూరు, మద్రాసు-600004.

రెండవ భాగము

Sri Vidya Bharathi
Book Centre,
Bharathi Street,
SRINGERI - 577 139.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri



Published by :
© The President,
Sri Ramakrishna Math,
Mylapore, Madras 600 004.

All Rights Reserved
First Impression

I-3M 3C-9-90

ISBN 81-7120-279-9
ISBN 81-7120-280-2

Printed in India at
Sri Ramakrishna Math Printing Press,
Mylapore, Madras 600 004.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బలరామకృష్ణుల విద్యాభ్యాసం

వసుదేవుడు భర్గుడు మొదలైన భూసురోత్తములను పిలిపించి తన కుమారులైన బలరామకృష్ణులకు ఉపనయనం చేయించాడు. భర్గుడు వారికి గాయత్రీమంత్ర ముపదేశించాడు. తర్వాత బలరామకృష్ణులు కాశీకి వెళ్ళి, అవంతీపురనివాసి, సకల విద్యావిశారదుడైన సాందీపని అనే విద్వాంసుని దర్శించి తమకు విద్య బోధింపవలసినదిగా భక్తితో ప్రార్థించారు. వారి శుద్ధ భావవర్తనాలకు సంతుష్టుడైన సాందీపని వారిని తన శిష్యులుగా స్వీకరించి, వేదవేదాంగాలు, ధనుర్వేదం, తంత్రం, మన్వాది ధర్మశాస్త్రాలు, తర్కన్యాయాలు, రాజనీతి మొదలైనవి వారికి బోధించాడు. ఆ బాలురు గొప్ప ప్రతిభగలవారైనందువల్ల అరవైనాలుగు విద్యలను, అన్నే రోజులలో విన్నంత మాత్రాన్నే సమగ్రంగా నేర్చారు. వీరి ప్రతిభావిశేషాలు చూసి సాందీపని చాలా ఆశ్చర్యపోయి, వీళ్ళు సామాన్య మానవులు కారని గ్రహించాడు. వారు తమ గురువును గురుదక్షిణ స్వీకరించమని ప్రార్థించినపుడు, ఆయన యిలా అన్నాడు: 'నాయనలారా! మీరు అమానుషశక్తి సంపన్నులు. మీకు సాధ్యంకాని దేదీలేదు. ఒకసారి నా ఒక్కగానొక్క కుమారుడు సముద్రంలోని ప్రభాసతీర్థంలో స్నానం చేయడానికి వెళ్ళి మళ్ళీ తిరిగి రాలేదు. మీరు నాపై గౌరవముంచి నా పుత్రుని గురుదక్షిణగా తీసుకురండి.'

వెంటనే బలరామకృష్ణులు రథారూఢులై సముద్రం వద్దకెళ్ళి కోపంతో 'ఓ సాగరా! మంచి బుద్ధితో మా గురుపుత్రుని మా కప్పగిస్తావా లేక మా తీవ్ర బాణాగ్నితో దగ్ధ మౌతావా?' అన్నారు. వీరి శక్తి ఎరిగిన సముద్రుడు 'కృష్ణా! మీ గురుపుత్రుని నేను అపహరించలేదు. నాలో వుంటున్న పంచజను డనే రాక్షసుడు ఆ బాలుని మ్రింగేశాడు' అంటూ ఆ రాక్షసుడి నివాసం చూపించాడు. ఆ రాక్షసుడి గుండెలు పగిలేటట్లు కృష్ణుడు శంఖం పూరించి, సముద్రంలో దూకి ఆ పంచజనుణ్ణి చీల్చి చెండాడి, వాడి పొట్టలో కూడా ఆ బాలుని కానక, పాంచజన్య మనే శంఖాన్ని ఆ రాక్షసుని నుండి తీసుకుని యముని పట్టణానికి వెళ్ళాడు. నగర ద్వారంలో నిలబడి భీషణ శంఖనాదం చేశాడు. వచ్చినవారు శ్రీహరి అవతారమూర్తులని

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గ్రహించిన యమధర్మరాజు భక్తితో వారిని పూజించి 'ఏమి ఆజ్ఞ' అని అడిగితే ' మా గురుపుత్రుని మా కప్పగించు' అన్నాడు కృష్ణుడు. యమధర్మరాజు తక్షణం ఆ బాలుని వారి కప్పగించాడు. బలరామకృష్ణులు ఆ బాలుని తెచ్చి తమ గురువు కప్పగించి, యింకా ఏం కావాలో తెలుపమన్నారు.

పరమానందభరితుడైన సాందీపని 'మహనీయులారా! నాకు యింకేం కావాలి? ఇలాంటి గురుదక్షిణను యింతవరకు నాకెవ్వరూ యివ్వలేదు. మీ కృపవల్ల నాకు గొప్ప మేలు కలిగింది. మీ కీర్తి శాశ్వతంగా నిలుచుగాక' అని ఆశీర్వదించారు. రామకృష్ణులూ కృతకృత్యులై మధురకు తిరిగి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

వచ్చారు. శ్రీకృష్ణుడు తన పాంచజన్యాన్ని పూరించేసరికి, ఆతని రాకను గుర్తెరిగి, పోయిన ధనం తిరిగి సంపాదించిన వారిలా ప్రజలు సంతోషించారు.

అక్రూరుడు హస్తినాపురానికి వెళ్లటం

దేవకీ వసుదేవులు తమ బంధు బాంధవుల విషయాలన్నిటినీ బలరామకృష్ణులకు ఎరుకపరిచారు. బలరామ కృష్ణులు కూడా ఉత్సాహంతో తమ బంధువుల పేర్లు, వారుంటున్న స్థలాలు, వారి స్వభావాలు మొదలైన విషయాలు తెలుసుకున్నారు.

అప్పుడు వసుదేవుడు తన సహోదరియైన కుంతిని గూర్చి చెబుతూ — ఆమెకు పాండురాజుతో వివాహ మయిన విషయం, పాండురాజు అకాలమృత్యువు వాతబడి, ఆతని అన్నగారైన ధృతరాష్ట్రుడు హస్తినాపురానికి రాజవడం, కుంతీ పుత్రులైన పాండవులను ధృతరాష్ట్రుడు, ఆతడి కుమారులు వంచించడం, నానాబాధలూ పెట్టడం చెబుతూ, వారిని ఎలాగైనా ఆదుకోవాలని, వారికి న్యాయం చేకూర్చాలని కృష్ణుడికి చెప్పాడు.

పాండవులను గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికీ, ధృతరాష్ట్రునికి హితబోధ చెయ్యడానికీ శ్రీకృష్ణుడు అక్రూరుని నియమించాలని ఆతని యింటికి వెళ్ళాడు. కృష్ణుని చూసి పరమానందంతో అక్రూరుడు అర్ఘ్య పాద్యాదు లర్పించి, దండ ప్రణామా లాచరించి, ఉచితాసనం అర్పించి 'కృష్ణా! నువ్వు లోకకంటకుడైన కంసుని సంహరించి యాదవ కులాన్ని రక్షించావు. ఈ రోజు నీ రాకతో నా యింటిని పావనం చేశావు. నేను ధన్యుణ్ణి' అన్నాడు. అప్పుడు కృష్ణుడు, 'అక్రూరా! నువ్వు హస్తినాపురానికి వెళ్ళవలసి వుంది. తన అండలో పెరుగుతున్న పాండవులకు, ధృతరాష్ట్రుడు పుత్ర వ్యామోహితుడై న్యాయం చేకూర్చటం లేదట. పాండవులు మన బంధువులు కాబట్టి వారికి మేలుచేసి, వారి దుస్థితిని నివారించాలి. వారి సంగతులు వివరంగా తెలుసుకు రావడానికి నువ్వు తగినవాడివి. వెంటనే బయలుదేరు' అన్నాడు.

అక్రూరుడు హస్తినాపురానికి బయలుదేరాడు. అక్కడ భీష్ముడు, విదురుడు, ధృతరాష్ట్రుడు, కుంతీదేవి మొదలైన వారిని కలుసుకుని వివరాలు సేకరించాడు. పాండవుల పైని అసూయవల్ల దుర్యోధనుడు వారిని నానాబాధలకు గురిచేసిన విషయం విదురుడు, అక్రూరుడికి తెలిపాడు. కుంతీదేవి అక్రూరునితో 'అన్నా! తోడేళ్ళమధ్య ఆడజింకలా యీ కౌరవుల మధ్య నేను వుంటున్నాను. దుర్యోధనుడు ఏ తప్పు లేకుండా, ఈర్ష్యతో నా కొడుకులను పాములచే కాటు వేయించాడు. విషాన్నం పెట్టించాడు. తీగలతో కట్టి గంగలో త్రోయించాడు. నిద్రలో వున్నప్పుడు ఆయుధాలతో పొడిపించాడు. బలరామకృష్ణులు తన మేనత్త బిడ్డలకు మేలు చెయ్యాలని ఎప్పుడూ అనుకోలేదా? భక్తవత్సలుడైన శ్రీకృష్ణుడు యీ రాజ్యాన్ని విభజించి నా పుత్రులవంతు భాగం వారి కిప్పించడా?' అంటూ వాపోయింది. అక్రూరుడు ఆమెను ఊరడించి, ధృతరాష్ట్రుని కలుసుకుని యిలా అన్నాడు:

'మహారాజా! పుత్రవ్యామోహంతో నువ్వు పాండవులకు అన్యాయం చెయ్యడం ధర్మంకాదు. ఇలా నువ్వు ధర్మానికి విరుద్ధంగా ప్రవర్తిస్తే అపనిందలపాలవుతావు. చివరికి కౌరవ పాండవుల మధ్య యుద్ధం సంభవించడం ఖాయం. ఆఖరికి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ధర్మవ్రతులైన పాండవులనే విజయలక్ష్మి వరిస్తుంది. అందువల్ల ధర్మసమ్మతంగా ప్రవర్తించి, పాండవులవంతు రాజ్యం వారికి వచ్చేలా చూడు.'

తర్వాత అక్రూరుడు మధురకు తిరిగి వెళ్ళి శ్రీకృష్ణునితో విషయమంతా పూసగ్రుచ్చినట్లు వివరించాడు.

జరాసంధుడు కృష్ణునిపై దండెత్తటం

కంసుడికి అస్తి, ప్రాప్తి, అనే యిద్దరు భార్యలున్నారు. వీళ్ళు జరాసంధుడనే మగధరాజు కుమార్తెలు. ఈతడు ఎంతో బలోపేతుడేగాని చాలా క్రూరుడు. తమ కుమార్తెల దుర్దశను చూసి మండిపడ్డ జరాసంధుడు శ్రీకృష్ణుని మాత్రమేగాక పూర్తి యాదవవంశాన్ని నిర్మూలించ తీర్మానించి యిరవైమూడు అక్షౌహిణుల సైన్యం తీసుకొని మధురపై దండెత్తాడు. అప్పుడు కృష్ణుడు తనలో 'ఈ జరాసంధుడు పరమదుష్టుడు. దండప్రయోగంతోనే గానీ సామ దాన భేదాలతో లొంగడు. నేను అవతరించింది భూభారాన్ని తగ్గించడానికే గదా! కాబట్టి యుద్ధంచేసి శత్రు వీరులను సంహరించడమే మేలు. ఈతన్ని మాత్రం చంపక వదలి, సైన్యాలను చంపితే, వీడు వెనక్కి వెళ్ళి మరికొంత సైన్యాన్ని తీసుకువస్తాడు. దాన్ని కూడా నశింపచేయవచ్చు. ఇలా మరల మరల వీరులను చంపి భూభారం తగ్గించవచ్చు' అని ఆలోచిస్తున్నప్పుడు, దేవలోకం నుండి మహా ప్రభావం గల రెండు రథాలు వివిధాయుధాలతో పాటు దైవయోగంవల్ల వచ్చి ఎదుట నిలిచాయి. వాటిని చూసి బలరామకృష్ణులు కవచాలు ధరించి, వివిధాయుధాలతో రథాల నధిరోహించి నగరం నుండి బయలుదేరారు. బలరామకృష్ణులను చూసి జరాసంధుడు ఆశ్చర్యపోయాడు. 'ఈ చిన్న బాలురా నా బంధువులందరినీ చంపింది! నమ్మశక్యం కావడం లేదు. ఇది ఎలా సంభవం' అనుకుంటూ భయంకర కోపంతో 'ఓ గొల్లలారా! నా బంధువులను చంపిన మిమ్మల్ని ప్రాణాలతో వదలను. ఈ జరాసంధుని బాణాగ్ని నుండి ఎవరూ తప్పించుకోలేరు' అన్నాడు. అప్పుడు కృష్ణుడు 'ప్రగల్భాలు పలకడం వీరుల లక్షణం కాదు. నువ్వేకాదు, ప్రళయకాలాగ్ని. నన్ను ఎదిరించినా అణచివేసి విజయం పొందగలను' అన్నాడు.

ఆ తర్వాత యాదవ మగధ సేనల మధ్య యుద్ధం ఘోరంగా జరిగింది. కృష్ణుని చంపడానికి జరాసంధుడు ఆరి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

తేరిన యోధుల పలువురితో కృష్ణుని రథం చుట్టుముట్టాడు. కృష్ణుని చిన్నసైన్యం అసంఖ్యాక మగధ సైన్యంతో భీకరంగా పోరు సలుపుతోంది. కృష్ణుడు ప్రళయకాల రుద్రుడిలా తన సారంగ మనే గొప్ప ధనుస్సును తీసి దివ్యశరాలను సంధించి మగధ సైన్యాన్ని దావాగ్నిలా దహించ సాగాడు. ఏనుగలు, గుర్రాలు, రథాలు, సైనికులు ఆ దావానలంలో మిడుతల్లా అతని ప్రచండ బాణాగ్నికి ఆహుతులైపోయారు. చివరకు జరాసంధుడు మాత్రం ప్రాణాలతో మిగిలాడు. బలరాముడు విజృంభించి జరాసంధుని పట్టుకుని బంధించినప్పుడు కృష్ణుడు 'ఓయీ! నాకు లొంగిపోయావని బాధపడకు. నిన్నిప్పుడు విడిచిపెడుతున్నాను. నీకు శక్తివుంటే మళ్ళీ సైన్యాన్ని సమీ కరించుకొని యుద్ధానికి రా!' అంటూ వదిలేశాడు. సిగ్గుతో ముఖం చూపలేక 'తపస్సు చేసైనా సరే, తప్పక వీరిని సాధిస్తాను' అనుకుంటూ జరాసంధుడు పట్టరాని అవమా నంతో వెనుదిరిగిపోయాడు. విజయోపేతుడైన శ్రీకృష్ణుని సౌధాలపైనుండి ఆ ఘోరయుద్ధాన్ని భయంతో తిలకిస్తున్న పురస్త్రీలు ఎంతో మెచ్చుకొన్నారు. శ్రీకృష్ణుణ్ణి వేనోళ్ళ కీర్తించారు. పండుగ చేసుకొన్నారు. ఓడిపోయన జరాసం ధుడు సైన్యాలను సమకూర్చుకొని మళ్ళీ యుద్ధానికి వచ్చి పరాజితుడయ్యాడు. ఇలా పదిహేడు సార్లు పదిహే డక్షౌ హిణీ సేనలతో వచ్చి యుద్ధంచేసి ఓడిపోయాడు.

జరాసంధుడు పదునెనిమిదవసారి దండెత్తడానికి ఆయత్త మవుతున్నప్పుడు మరొక ఆసక్తికరమైన సంఘటన జరిగింది. కాలయవను డనే ప్రచండ బలపరాక్రమోపేతుడైన రాజు వుండేవాడు. ఆతడు ఎంతోమంది రాజులను యుద్ధంలో ఓడిం చివున్నాడు. తనకు సాటియైనవాడు యీ భువిలో లేడని గర్వించేవాడు. ఒకసారి దేవర్షి నారదుడు కాలయవనుని కలు సుకోవడం జరిగింది. అప్పుడు కాలయవనుడు తన భుజ బల పరాక్రమం గురించి నారదునితో చెప్పసాగాడు. అందుకు నారదుడు 'నీకు విషయం తెలియదా! జరాసంధు డంతటి యోధుడు బలరామకృష్ణులతో పోరి పదిహేడుసార్లు పరాభవం పొందాడు. నీ భుజ బల పరాక్రమం కావాలంటే వారిమీద చూపించు' అన్నాడు. అది విని కాలయవనుడు గర్వంతో 'ఈ యాదవులు నా కొక లెక్కా! క్షణంలో వారిని తుదముట్టి స్తాను' అంటూ పటాటోపంతో మూడుకోట్ల మ్లేచ్ఛ వీరులతో మధురానగరాన్ని ముట్టడించాడు. ఆ యవన సైన్యాన్ని

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

చూసి శ్రీకృష్ణుడు 'యవనుడు నగరాన్ని ముట్టడించాడు. ఇక కొద్ది రోజుల్లో జరాసంధుడు కూడా మనపైకి రాగ లడు. వాళ్ళు నగరానికి యిరుపార్శ్వాల్లో యుద్ధం చేస్తారు. యవనునితో యుద్ధం చేసేటప్పుడు జరాసంధుడు నగరంలో ఎలాగైనా ప్రవేశించి మన బంధు మిత్రులను పట్టి చంపు తాడు లేదా బంధిస్తాడు. కాబట్టి శత్రువులకు చొరరాని ఒక దుర్గం నిర్మించుకోవడం మేలు' అని యోచించి, దేవ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శిల్పి విశ్వకర్మ ద్వారా సముద్ర మధ్యంలో పంద్రెండు యోజనాల పొడవు, అంతే వెడల్పు గల ఒక నగరాన్ని నిర్మింప చేశాడు. అదే ద్వారక. ఇది ఇంద్రుని అమరావతిలా సర్వసంపదలతో అలరారుతున్నది. శ్రీకృష్ణుడు తన యోగ ప్రభావంతో మధురాపురిలోని జనాన్ని ద్వారకకు చేర్చాడు. తర్వాత విషయమంతా బలభద్రునికి తెలియచేసి,

CC-O. In Public Domain. Digitized by eGangotri

పీతాంబర వనమాలధారియై నిరాయుధుడుగా కాలయవనుని కెదురుగా వచ్చాడు. శ్రీకృష్ణుని చూసిన వెంటనే కాలయవనుడు అతడిని పట్టుకోవడానికి వెంటబడి పరిగెత్తసాగాడు. వెనుతిరిగి చూసిన శ్రీకృష్ణుడు, అతనికి తాను భయపడిన వాడిలా మరింత వేగంగా పరిగెత్త సాగాడు. అప్పుడు కాలయవనుడు కూడా అతడ్ని వెంబడిస్తూ 'ఓయీ యాదవా! నీతో యుద్ధానికి వచ్చిన నన్ను చూసి భయంతో పిరికిపందలా పారిపోతున్నావా? యిలాంటి వాడివి కంసుని, రాక్షసులనీ ఎలా చంపావు? నువ్వు ఎక్కడికి పోయినా నిన్ను వదలను' అన్నాడు. కృష్ణుడు తను వేసుకున్న పథకం ప్రకారం పరిగెత్తుతున్నాడు. ఆతడి మాటలను లెక్కించలేదు. కృష్ణుడు పట్టుబడినట్లే కనబడి వెంటనే తప్పించుకుంటూ కాలయవనుని చిక్కులు పెట్టసాగాడు. ఇలా పోయి పోయి భయంకరమైన ఒక పర్వత గుహలో ప్రవేశించాడు. యవనుడు కూడా కృష్ణుని వెంబడిస్తూ గుహలోకి పోయాడు. ఆ గుహలో గాఢనిద్రలో మునిగివున్న ఒక మహనీయుని కృష్ణుడిగా భావించి, తనను మోసపుచ్చటానికే యిలా నాటకం ఆడుతున్నాడని కాలితో ఒక తన్నుతన్నాడు. ఆ దెబ్బతో నిద్రాభంగం కలిగిన ఆ మహనీయుడు కనులు విప్పి చుట్టూ చూసేసరికి కాలయవనుడు కనబడ్డాడు. ఆ మహాత్ముడి నేత్రాగ్నివల్ల ఆ దురాచారుడు వెంటనే భస్మమైపోయాడు.

ఇదేమి: వింత? ఆ మహాత్ము డెవడు? అంతటి పరాక్రమోపేతుడైన యవనుని తన నేత్రాగ్నితో ఎలా ఆయన భస్మం చెయ్యగలిగాడు?

ఆ మహనీయుని పేరే ముచికుందుడు. ఇక్ష్వాకు వంశంలో జన్మించిన మంధాత పుత్రుడు. ఈతడు ఎంతటి శక్తిసామర్థ్యాలు గలవాడంటే, దేవేంద్రుడు స్వయంగా యీయన వద్దకొచ్చి రాక్షసుల బారినుండి దేవతలను రక్షించమని కోరుకున్నాడు. ఆయన కోరిక మన్నించి ముచికుంద మహారాజు దేవతలకు అండగా వుంటూ చాలాకాలం దేవలోకంలోనే వుండిపోయాడు. తర్వాత కుమారస్వామి దేవతలకు సర్వసేనాధిపతిగా నియమించబడ్డాడు. అప్పుడు యింద్రుడితోపాటు దేవతలంతా ముచికుందుని సమీపించి 'ముచికుందా! నిష్కంటకమైన నీ రాజ్యాన్ని వదలి చాలా కాలం మమ్మల్ని రక్షిస్తూ యిక్కడే వుండిపోయావు. ఈలోగా నీ బంధుమిత్రులందరూ మరణించారు. దీనిని తప్పించడం ఎవరికి సాధ్యం? నువ్వు తిరిగి వెళితే కూడా నీ వాళ్ళెవరూ అగపడరు. నీ కేం వరం కావాలో కోరుకో, తప్పక ప్రసాదిస్తాం' అన్నారు.

ముచికుందుడు దేవతలకు నమస్కరించి, తాను చాలా అలసిపోయినందువల్ల నిద్రను ప్రసాదించమనీ, తన నిద్రను ఎవరైనా భంగం చేసినట్లయితే వాళ్ళు భస్మమయి పోవాలనీ వరం కోరుకున్నాడు. దేవతలు సంతోషంతో ఆతడు కోరుకున్న వరం ప్రసాదించారు. దాని ప్రభావం వల్లనే యవనుడు భస్మమైపోయాడు.

నిద్ర నుండి పూర్తిగా మేల్కొన్న ముచికుందుడు తన ముందు నిలబడివున్న ఆ తేజోమయ స్వరూపుని శ్రీకృష్ణుని చూసి, 'ఓ మహనీయా! నీ తేజస్సు భూమ్యాకాశాలు నిండి నాకు చూడ శక్యం కాకున్నది. ఆహ్! తెలిసింది. నువ్వు సాక్షాత్తు నారాయణుడవు. నా జన్మ సాఫల్యమైంది' అంటూ శ్రీకృష్ణునకు దండప్రణామా లాచరించి అనేక విధాల స్తుతించాడు. సంతుష్టుడైన శ్రీకృష్ణుడు 'రాజా! భూ రేణువుల లెక్కింపవచ్చుగాని నా గుణగణాలను లెక్కింప సాధ్యంకాదు. అది నాకే అలవికాదు. క్రూరులైన రాక్షసులను సంహరించి భూభారాన్ని తగ్గించడానికి శ్రీకృష్ణుడుగా అవతరించి వున్నాను. కంసుడితోపాటు చాలామంది రాక్షసులను వధించాను. ఇంకా సంహరిస్తున్నాను. నీ చేత కాలయవనుని భస్మం చేయించాను. ముందు నువ్వు నన్ను భక్తితో సేవించివుండటం వల్ల నిన్ను అనుగ్రహించడానికి యిక్కడికి వచ్చాను. నీ కేం కావాలో కోరుకో' అన్నాడు.

అప్పుడు ముచికుందుడు 'పరంధామా! ఈ ప్రపంచం, అందులోని సుఖాలు అన్నీ అనిత్యాలు. నీ పాదపద్మాలపై అచంచల భక్తిని మాత్రం నాకు ప్రసాదించు. అది చాలు' అన్నాడు చేతులు జోడించి. అప్పుడు కృష్ణుడు 'ముచికుందా! నీ భక్తిప్రపత్తులకు మెచ్చుకున్నాను. నువ్వు నిష్కళంకుడవై, వాసనారహితుడవై, సదా సర్వకాలాల నన్నే ధ్యానిస్తూ, నా పాదారవిందాలను చేరుకుంటావు' అని వరమిచ్చి వెళ్ళిపోయాడు. ముచికుందుడు తపస్సు చేసుకోవడానికి గంధమాదన పర్వతాలకు పయనమయ్యాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

జరాసంధుడు మోసపోవడం

శ్రీకృష్ణుడు మధురకు తిరిగివచ్చి తన నగరాన్ని చుట్టిముట్టివున్న కాలయవనుని సైన్యాన్ని పూర్తిగా సంహరించాడు. పిదప కాలయవనుడు హరించిన ధనరాసులను శ్రీకృష్ణుడు సంగ్రహించి బలరామునితోపాటు వాటిని ద్వారకకు పట్టించుకుపోసాగాడు. ఈ వృత్తాంతం తెలుసుకున్న జరాసంధుడు పెద్ద సైన్యంతో వచ్చి వారి నెదుర్కొన్నాడు. బలరామకృష్ణులు భయపడినవారిలా నటిస్తూ ప్రవర్షణగిరి అనే పర్వతం పైకెక్కి దాక్కున్నారు. వారిని వెంబడిస్తూ వచ్చిన జరాసంధుడు వారా పర్వతంలో దాక్కోవడం గమనించి, ఆ పర్వతం చుట్టూ సేనలు కాపలాగా వుంచి, దానికి నిప్పంటించాడు. పెనుమంటలతో ఆ పర్వతం దగ్ధం కాజొచ్చింది. బలరామకృష్ణులు శత్రుసేనలను మోసగించి తప్పించుకుని ద్వారకకు వెళ్ళిపోయారు. వారు ఆ మంటలలోపడి దగ్ధమైపోయారని నిర్ధారించుకుని జరాసంధుడు సంతృప్తుడై తన దేశానికి మరలిపోయాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

రుక్మిణీ కల్యాణం

విదర్భదేశాన్ని భీష్మకుడనే రాజు పాలించేవాడు. ఆయన ఉత్తముడు. భక్తిమంతుడు. అతనికి ఐదుగురు పుత్రులు. చివరి సంతానం రుక్మిణీ అనే పుత్రిక, అపురూప సౌందర్య వతి. పుత్రులలో పెద్దవాడు రుక్మి. అందకత్తెయైన రుక్మిణికి అన్నలైన రుక్మధర, రుక్మబాహు, రుక్మకేశ, రుక్మనేత్రు లామెను అల్లారుముద్దుగా చూసుకొనేవారు. ఎందరో మహా త్ములు, సత్పురుషులు భీష్మకుని ఆస్థానానికి విచ్చేసేవారు. వారి ఆధ్యాత్మిక ప్రసంగాలను చిన్నబాలికయైన రుక్మిణి తన తండ్రి ఒడిలో కూర్చుని శ్రద్ధగా వింటూవుండేది



ఒకసారి నారదుడు అక్కడికి వచ్చి, కృష్ణుని గుణగణా లను, సాహసకార్యాలను, రూపలావణ్యాలను వారికి వివ రించి చెప్పాడు. ఈ సంగతు లన్నిటినీ ఆ బాలిక శ్రద్ధగా విన్నది. శ్రీకృష్ణుడు భక్తవత్సలుడనీ, దివ్యాంశసంభూతుడనీ విన్నప్పటి నుండి ఆమె హృదయంలో శ్రీకృష్ణునికి ప్రత్యేక స్థానం కేటాయించింది. ఆమె యుక్తవయస్కురా లయింది. ఆమె కృష్ణునే వివాహం చేసుకోవాలని స్థిరంగా నిర్ణయించు కొంది. భీష్మకుడు కూడా తన ముద్దుల కూతురికి తగిన భర్త శ్రీకృష్ణుడే అని స్వీకరించి, కుమారుడైన రుక్మితో యిలా అన్నాడు: 'రుక్మిణికి పెళ్ళి ఈడు వచ్చిందిగా! ఆమెకు అన్ని విధాల తగిన భర్తను నేను ఎన్నిక చేశాను.'

సంతోషంతో రుక్మి 'అలాగా నాన్నా! నాకు శ్రమలే కుండా చేశావు. ఆ అదృష్టవంతు డెవరో తెలుసుకోవచ్చా' అని అడిగాడు.

'వసుదేవుని కుమారుడు శ్రీకృష్ణుడు' అన్నాడు తండ్రి. అతడీమాట పూర్తి చెయ్యకుండానే ఎగిరి గంతేసిన రుక్మి 'ఆపు! ఆ దుర్మార్గునికి నా చెల్లెలిని చచ్చినా యివ్వను' అన్నాడు కోపంతో.

శ్రీకృష్ణుని బద్ధవిరోధులైన జరాసంధ, కాలయవనుల ఆప్త మిత్రుడు రుక్మి. 'గోవులను మేపే ఆ బాలకునికా నా ముద్దుల చెల్లెలిని కట్టబెట్టడం! అన్యాయంగా కంసుని చంపాడు. నా మిత్రులను ఆటపట్టిస్తున్నాడు. వారి అంతస్తు, మన అంతస్తు ఎలా సరితూగుతుంది? నేను మన రుక్మిణికి అన్నివిధాల తగిన వరుని ఎన్నుకున్నాను. మన శిశుపాలుడే యీామెకు తగినవాడు' అన్నాడు.

భీష్మకుడికి శిశుపాలుడి క్రూరవర్తనం తెలుసు. ఆతనికి యిష్టంలేకపోయినా రుక్మికి ఎదురుచెప్పే ధైర్యంలేక, వివా హానికి సమ్మతించాడు. తన తండ్రిని సులభంగా సమ్మతింప జేశానని ఆనందంతో రుక్మి, శిశుపాలునితో తన చెల్లెలి పెళ్ళికి అన్ని ఏర్పాట్లు చేయసాగాడు.

రుక్మిణి కృష్ణునికి సందేశం పంపటం

అన్నగారి నిర్ణయం విన్న రుక్మిణి మనస్సు భగ్నమయింది. రాత్రింబవళ్ళు శ్రీకృష్ణుని గూర్చే కలలు కంటోంది. అతని దివ్య లీలామానుష విగ్రహం, భక్తులను ఆదుకునే విధం, దుష్ట శిక్షణ - ఇవన్నీ ఆమెను ఎంతగానో ఆక ర్షించాయి. ఇప్పుడు ఆమె ఏం చెయ్యాలి? రాత్రంతా ఆలోచించింది. చివరకు ఒక నిర్ణయానికి వచ్చింది. 'నాకు ఒక్క మార్గమే మిగిలివుంది. నేను శ్రీకృష్ణునికి ఆయన్ను ఎంతగానో ప్రేమిస్తున్నానని, నన్ను ఎలాగైనా కాపాడమని బ్రతిమాలుకుంటూ కబురు పంపిస్తాను. తనవద్ద శరణాగతి నందినవారిని ఆతడు తప్పక ఆదుకుంటాడని నేను విని వున్నాను. ఇప్పుడు నేను సిగ్గుపడకూడదు. ఈ ఆపదనుండి ఆయనే నన్ను రక్షించాలి. ఆతడు నన్ను ఆదుకోకపోతే మరణమే నాకు శరణ్యం కాని ఎలాంటి పరిస్థితుల్లోను నేనా శిశుపాలుణ్ణి వివాహం చేసుకోను.'

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

ఈ నిర్ణయంతో రుక్మిణి తనకు అత్యంత ఆప్తుడైన అగ్నిద్యోతనుడనే బ్రాహ్మణుని పిలిచి, విషయం వివరించి శ్రీకృష్ణుని వద్దకు పంపించింది. ఆతడూ వెంటనే ద్వారకకు బయలుదేరి ప్రతీహారులద్వారా తన రాకను శ్రీకృష్ణుని కెరిగించి, ఆ నగరం ప్రవేశించి, అందు కనకాసనాసీనుడై వున్న ఆ జగన్మోహనాకారుని చూసి ఆతని రూపలావణ్యాలకు అచ్చెరువొంది అలాగే నిల్చుండిపోయాడు. అప్పుడు శ్రీకృష్ణుడు సింహాసనం నుండి దిగి, బ్రాహ్మణుని కూర్చుండజేసి, ఆతన్ని పూజించి, విందు భోజనం పెట్టించి, ఆతడు సంతుష్టుడైన తర్వాత, 'ఓ బ్రాహ్మణోత్తమా! ఏ దేశం నుంచి వస్తున్నావు? ఇంత శ్రమపడి సముద్రందాటి యిక్కడికి ఏ పనిమీద వచ్చావు? అంతటి రహస్య విషయం కాకపోతే నాకు వివరంగా చెప్పు' అన్నాడు. అప్పుడా బ్రాహ్మణుడు 'నేను విదర్భదేశం నుండి వస్తున్నాను. మా రాజు భీష్మకుడికి రుక్మిణి అనే సద్గుణ సంపన్నురాలైన పుత్రిక వుంది. ఆమె నీ గుణగణాలను, ధైర్యసాహసాలను, విన్నప్పటినుండి నిన్నే వివాహం చేసుకోవాలని తీర్మానించుకుంది. భీష్మకుడూ యిందుకు అంగీకరించాడు కానీ ఆయన కుమారుడైన రుక్మిమాత్రం ఇందుకు సమ్మతించలేదు. ఆతడు రుక్మిణిని శిశుపాలునికి యివ్వాలని నిశ్చయించాడు. రుక్మిణి మాత్రం నిన్నే గాఢంగా ప్రేమించి తన హృదయస్థానంలో నిన్నే పూజిస్తోంది. ఆమె నీ కందించమన్న సందేశం యిది: "ఓ దేవా! నీ గుణగణాలూ, వీరసాహసాలూ విన్ననాటినుండే నిన్ను నా ప్రాణేశ్వరునిగా స్వీకరించి, ఆరాధిస్తున్నాను. నీ దివ్యనామం స్మరించినంత మాత్రంతో బంధవిముక్తి కలుగుతుంది. నీయందే నా మనస్సు లగ్నమయిందని సిగ్గు విడిచి చెబుతున్నాను. ఓ పురుషసింహా! సింహానికి దక్కవలసిన వస్తువును నక్క కోరేటట్లు నీ పాదపద్మాలనే ధ్యానిస్తున్న నన్ను మత్తుడైన శిశుపాలుడు వివాహం చేసుకోనున్నాడు. నీ అద్భుత పరాక్రమం ఆ అధముడి కెలా తెలుస్తుంది? నువ్వు చతురంగ బలాలతో వచ్చి, అడ్డుపడే శిశుపాల, జరాసంధుల నోడించి, రాక్షస వివాహ పద్ధతిలో నన్ను చేసుకో, 'నువ్వు లోపలి సౌధంలో వుంటున్నావు కదా! నిన్ను తీసుకు వచ్చేటప్పుడు, కావలివారిని బంధువులను చంపాల్సి వస్తుంది కదా!' అని సందేహించవద్దు. దీని కొక ఉపాయం వుంది. వివాహానికి ముందు నగరం వెలుపల వున్న గౌరీదేవిని పూజించడానికి పెళ్ళికుమార్తెనైన నన్ను మావారు పంపిస్తారు. నేను దేవిని పూజిస్తున్నప్పుడు అక్కడికి వచ్చి నన్ను తీసుకుపోవచ్చు. నీకు నామీద దయ కలగకపోతే నూరు జన్మలకూ నిన్నే నియమంతో ధ్యానిస్తూ ప్రాణత్యాగం చేస్తాను. ఇదే నా నిర్ణయం' అంటూ వివరించాడు విప్రోత్తముడు.



రుక్మిణీ సందేశాన్ని విన్న శ్రీకృష్ణుడు 'బ్రాహ్మణోత్తమా! నన్ను రుక్మిణి వివాహం చేసుకోవడానికి హృదయపూర్వకంగా ఆశిస్తున్నదని ఆనందిస్తున్నాను. రుక్మి మా వివాహానికి అడ్డుపడతాడని నాకు బాగా తెలుసు. తప్పక నే నక్కడికి వచ్చి శత్రువు లందరిని ఓడించి, వారందరూ చూస్తూండగా రుక్మిణిని అపహరించి ద్వారకకు తీసుకు వస్తాను' అన్నాడు.

శ్రీకృష్ణుడు రుక్మిణీ వివాహముహూర్త సమయం తెలుసుకుని తన సారథిని పిలిపించి, రథం సిద్ధంచేయించి, ఆ విప్రునితో పాటు బయలుదేరాడు. ఒకరాత్రి ప్రయాణం తోనే విదర్భదేశంలోని కుండినపురం చేరుకున్నాడు.

భీష్మకుడు పెళ్ళి ఏర్పాట్లను ఘనంగా చేయసాగాడు. శిశుపాలుడు రుక్మిణిని పెళ్ళాడడానికి ఆర్భాటంగా చతురంగ బలాలతో వచ్చాడు. భీష్మకుడు శిశుపాలుని సగౌరవంగా

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆహ్వానించి, చక్కని భవనంలో విడిది చేయించాడు. ఒక వేళ కృష్ణుడు బలరామునితోను, సైన్యంతోను వచ్చి యీ వివాహానికి అడ్డుపడడం జరిగితే శిశుపాలునికి సహాయంగా యాదవులను పారద్రోలి రుక్మిణితో వివాహం జరిపించగోరి జరాసంధ, దంతవక్త్ర, సాళ్వ, విదూరక, పౌండ్రకాదులూ వచ్చారు.

కృష్ణుడు ఒంటరిగా బయలుదేరిన విషయం తెలుసుకున్న బలరాముడు, రుక్మిణిని తీసుకు వచ్చేటప్పుడు యుద్ధం అనివార్యం అని గ్రహించి, శ్రీకృష్ణునికి సహాయపడడానికి చతురంగ బలాలతో బయలుదేరాడు.

ఈలోగా రుక్మిణీదేవి ఏకాంతంలో శ్రీకృష్ణుని రాకను శంకిస్తూ తనలో 'అయ్యో! రేపేకదా వివాహలగ్నం. ఇంతవరకూ శ్రీకృష్ణుడు రానేలేదు. నా సందేశం అందిందో లేదో! నేను పంపిన విప్రుని జాడ లేదు. కృష్ణుడు బహుశా నన్ను పరిణయమాడడానికి అంగీకరించలేదేమో!' అని చింతిస్తూ హృదయపూర్వకంగా భగవంతుని ప్రార్థించ సాగింది.

అదే సమయంలో కృష్ణుని పంపుగా విప్రుడు రుక్మిణి వద్ద కొచ్చాడు. ఆతని ముఖలక్షణాలు చూడగానే తన ఆశయం ఫలించిందని తెలుసుకున్న రుక్మిణి పరమానందంతో ఆ బ్రాహ్మణుని వద్దకు వడిగా వెళ్ళింది. అగ్ని ద్యోతనుడు రుక్మిణికి శ్రీకృష్ణుడు అప్పటికే విచ్చేసిన విషయాన్ని, ఆతని దృఢనిశ్చయాన్ని తెలియచేశాడు. రుక్మిణి ఆనందాశ్రువులతో బ్రాహ్మణుని పాదాలను కడిగింది.

బలరాముడు త్వరితంగా వచ్చి శ్రీకృష్ణుని కలుసుకున్నాడు. రుక్మిణీ వివాహాన్ని తిలకించడానికి బలరామకృష్ణులు వచ్చారని విన్న భీష్మకుడు తూర్యఘోషాలతో వారి కెదురేగి, తగిన మర్యాదలుచేసి, మేలైన భవంతిలో వారికి విడిది ఏర్పాటు చేశాడు.

విదర్భపుర జనులు శ్రీకృష్ణుని ఆగమనవార్త విని, ఆతడిని చూడడానికి తండోపతండాలుగా వచ్చారు. జగన్మోహనాకారుడైన ఆతడి రూపలావణ్యాలు చూసి అచ్చెరువొందారు. మన రుక్మిణికి యీ సుందరాంగుడూ, ఈ మన్మధోపేతుడికి మన రుక్మిణీ ఎంత పొందికగా వుంటుంది. వీరిద్దరికీ వివాహం జరిగితే ఎంత బావుంటుంది! అని అందరూ అనుకోసాగారు.

పిదప రుక్మిణీదేవి వూరి వెలుపలనున్న గౌరీదేవిని పూజించడానికి బయలుదేరింది. తల్లులు, చెలికత్తెలు ఉపహారములు, కానుకలు పట్టుకుని ఆమెతోపాటు వెళ్లారు. ఆమె మందగమనంతో ముకుందుని చరణారవిందాలను స్మరిస్తూ గౌరీదేవి ఆలయం చేరింది. రక్షణగా ఆయుధపాణులైన వీరులు చుట్టూ నిలబడ్డారు. పణవ, మర్దల, శంఖ ఘటహకాహళాది వాద్యధ్వనులు మిన్నుముట్టాయి. ఆమె కాలు చేతులు ప్రక్షాళనం చేసుకొని శుచియై గౌరీ విగ్రహం వద్దకెళ్ళింది. పూజ అయ్యాక రుక్మిణి 'ఓ గౌరీదేవీ! నువ్వు దయా సముద్రురాలవు. శ్రీకృష్ణుడే నాకు పతి అయ్యేటట్లు అనుగ్రహించు. నిన్ను నమ్మినవారు ఎన్నటికీ చెడరుకదా!' అని ప్రార్థించింది.

ఇలా ప్రార్థించాక ఆమె ఆలయం నుండి బైటికి వచ్చింది. మందగమనంతో నడుస్తూ శ్రీకృష్ణుని రాకకోసం చుట్టూ కలయచూసింది. అల్లంత దూరంలోనే శ్రీకృష్ణుడు తనకోసం వేచివుండటం గమనించి పొంగిపోయింది. ఆతడు రథంతో ఆమెను సమీపించి, ముందుకు వంగి కుడిచేత్తో ఆమె చెయ్యి పుచ్చుకుని రథంలో కూర్చోబెట్టి తన శంఖాన్ని పూరిస్తూ, యితర రాజు లందరూ చూస్తూండగానే బలరాముడితోపాటు యాదవసైన్యంతో ద్వారకకు బయలుదేరాడు. అప్పుడు జరాసంధుడు తన బద్ధవిరోధి రుక్మిణిని అపహరించుకుని పోవడం సహించలేక, 'ఇదేమిటి? మన మిందరం చూస్తుండగా నిర్భయంగా ఆ యాదవుడు మన రుక్మిణిని తీసుకు పోతున్నాడు గదా! మన శౌర్యం, శస్త్రాస్త్రాల వల్ల ప్రయోజనం ఏమిటి?' అంటూ రెచ్చిపోయి, యితర రాజులతోసహా శ్రీకృష్ణునితో యుద్ధానికి తలపడ్డాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వెంటనే బలరాముడు తన సైన్యాన్ని ఆయత్తపరచి శత్రురాజులను ఎదుర్కొన్నాడు. క్రోధతామ్రాక్షుడైన బలరాముడు శత్రుసైన్యాన్ని దునుమాడసాగాడు. ఆతని ధాటికి శత్రుసమూహం తట్టుకోలేకపోయింది. ఈ యుద్ధం చూసి రుక్మిణి భయపడుతూంటే శ్రీకృష్ణుడు చిరునవ్వుతో 'దేవీ భయపడకు. నువ్వు చూస్తూవుండగానే శత్రుసైన్యం మట్టి కరుస్తుంది' అంటూవుండగానే బలరాముని ఎదుర్కోవడానికి సాహసించక జరాసంధాది యోధులు వెనుకకు మరలారు. జరాసంధుడు శిశుపాలుడితో 'నువ్వెంత మాత్రం విచారించ వద్దు. జంత్రగాని చేతిలోని జంత్రపు బొమ్మలా భగవంతుడి చేతిలో జీవుడు సుఖదుఃఖాలు అనుభవిస్తుంటాడు. పూర్వం నేను మధురపై పదిహేడు పర్యాయాలు దాడిచేసి కృష్ణుడిచే పరాభవింపబడినా, పట్టువదలక మళ్ళీ తగిన సమయంకోసం వేచి వున్నాను. ఓడిపోయినందుకు నేను బాధపడడంలేదు' అంటూ ఓదార్చాడు.

ఎంత మంది ఎన్ని విధాల ఊరడించినా శిశుపాలుడు మాత్రం ఊరటబడలేదు. ఐనా యిక చేసేదిలేక తన చేదిదేశానికి మరలాడు. భీష్మకుడు మాత్రం శ్రీకృష్ణుడు రుక్మిణిని తీసుకుపోయినందుకు ఎంతో సంతోషించాడు.

కాని రుక్మి మాత్రం కృష్ణుడు రుక్మిణిని యిలా అపహరించుకుపోవడం సహించలేక 'కృష్ణుణ్ణి యుద్ధంలో చంపి, రుక్మిణిని మళ్ళీ తీసుకురానిదే నేనీ చోట మళ్ళీ అడుగు పెట్టను' అని శపథంచేసి ఒక అక్షౌహిణీ సేనతో కృష్ణుని పైకి వెళ్ళాడు. ఆతడు కృష్ణుని ఎలుగెత్తి పిలుస్తూ 'ఓరీ యాదవా! నిలు నిలు! నన్ను తప్పించుకుని పారిపోలేవు. దొంగలా మా చెల్లెలిని ఎత్తుకుపోతున్న నిన్ను యిప్పుడేం చేస్తానో చూడు' అంటూ అమితక్రోధంతో కృష్ణునిపై మూడు నిశిత బాణాలు ప్రయోగించాడు. చిరునవ్వుతో శ్రీకృష్ణుడు ఒక్క బాణంతో రుక్మి వింటిని ఖండించి, ఆరు బాణాలతో ఆతన్ని నొప్పించాడు. ఎనిమిది బాణాలతో గుఱ్ఱాలను, రెండు బాణాలతో సారథిని చంపాడు. రుక్మి వేరొక విల్లు తీసుకుంటే దాన్ని ఖండించాడు. అప్పుడు రుక్మి మహాకోపంతో కత్తిని తీసుకుని రథంనుండి దిగి కృష్ణునిపై కురికాడు. శ్రీకృష్ణుడు రుక్మి కవచ ఖడ్గాలను చూర్ణంచేసి, ఆతడి శిరస్సు ఖండించడానికి తన ఖడ్గాన్ని తీశాడు. అప్పుడు రుక్మిణీదేవి అడ్డుపడి కృష్ణుని పాదాలు పట్టుకుని తన సోదరుని విడిచిపెట్టమని ప్రార్థించింది. రుక్మిణి ప్రార్థనను మన్నించి, రుక్మి అహంకారాన్ని అణచివేయ సంకల్పించి, ఆతడి గడ్డం,



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మీసాలను, తలను గొరికించి విరూపుడిగా చేశాడు. అంతలో అటువైపు వచ్చిన బలరాముడు రుక్మిని చూచి జాలిపడి 'కృష్ణా! నువ్విలా చెయ్యడం బాగాలేదు' అంటూ అతణ్ణి విడిచిపుచ్చాడు.

తర్వాత బలరాముడు రుక్మిణితో 'అమ్మా! నీ సోదరుడికి జరిగిన అవమానం గురించి బాధపడకు. పూర్వజన్మ కర్మననుసరించే రుక్మికి యీ పరాభవం జరిగింది. నీ వన్నీ మరచి, సంతోషంతో కృష్ణునితోపాటు వెళ్ళు' అని ఊరడించాడు. కృష్ణుని రథం తననుండి దూరంగా వెళ్ళిపోవడం

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri



చూస్తూ నిస్పృహతో రుక్మి తన ప్రతిజ్ఞప్రకారం కుండిన పురం ప్రవేశించక, తను వున్నచోటే వుండిపోయాడు.

రుక్మిణీ కృష్ణుల వివాహం

కృష్ణుడు రుక్మిణిని ద్వారకకు తీసుకు వచ్చాడు. బంధువులందరు ఎంతో సంతోషించారు. వారి పెళ్ళికి బ్రహ్మాండమైన ఏర్పాట్లు గావించబడ్డాయి. అందరి యిళ్ళూ చక్కగా అలంకరించబడ్డాయి. ప్రతి ద్వారంలోను పోకబోదెలు, అరటిచెట్లు, మంగళతోరణాలు కట్టబడినాయి. పువ్వులతోను, రత్నాలతోను తోరణాలు కూర్పబడినాయి. రుక్మిణీ కృష్ణులకు వైభవోపేతంగా వివాహం జరిగింది. ప్రజలంతా పరమానందభరితు లయ్యారు.

ప్రద్యుమ్న కుమారుని జననం

పరమేశ్వరుని అవమానించాలని దక్షప్రజాపతి తలపెట్టిన యజ్ఞంలో సతి ఎలా ప్రాణత్యాగం చేసిందీ మీకందరికీ తెలుసు. తర్వాత శివుడు హిమాలయాల కెళ్ళి అక్కడ గాఢధ్యానంలో లయించిపోయాడు. సతి హిమవంతుని పుత్రిక పార్వతిగా జన్మించి శివుని పరిణయం చేసుకోవడానికి తీర్మానించి అతడికి సకలవిధ పరిచర్యలు చేయసాగింది. కానీ శివుడు ధ్యానమగ్నుడై వున్నందువల్ల ఆమెను గమనించలేదు.

కాని దేవతలు శివుడు పార్వతిని పరిణయం చేసుకోవాలనీ, వారికి జన్మించబోయే కుమారస్వామిని దేవసేనాధిపతిగా చెయ్యాలనీ త్వరపడసాగారు. దేవేంద్రుడు మన్మథుని పిలిపించి శివుని తపస్సును భంగం చెయ్యమని నియోగించాడు. కాముడు పుష్పబాణాలను శివుడిపై ప్రయోగించేసరికి ఆతని తపస్సుకు అంతరాయం కలిగింది. ఆతడు కళ్లు తెరిచి చూసి తన ముందు నిలబడివున్న మనోహర రూపలావణ్యరాలైన పార్వతిని చూసి ఆనందించినా, తన తపస్సుకు భంగం కలిగించాడన్న కోపంతో తన మూడో నేత్రాన్ని తెరిచి మన్మథుని భస్మం చేసేశాడు. మన్మథుని భార్య రతీదేవి శివుడి పాదాలపైబడి విలపిస్తూ తన భర్తకు ప్రాణభిక్ష పెట్టమని వేడుకుంది. పరమేశ్వరుడు జాలిగొని

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మన్మథుని బ్రతికించాడు. కానీ అతడు రతీదేవికి మాత్రం కనబడేలా చేశాడు.

అప్పుడు రతీదేవి 'పరమేశ్వరా! నా ప్రాణేశ్వరునికి యిక రూపమే వుండదా?' అని అడిగినప్పుడు శివుడు, 'నీ భర్త శ్రీకృష్ణునికి కుమారుడుగా జన్మిస్తాడు. అప్పుడు నువ్వు శంబరుడనే రాక్షసుడి వద్ద దాసిగా వుంటావు. ఆ సమయంలో నీకు నీ భర్తతో సమాగమం సంభవిస్తుంది' అని చెప్పాడు. రతీదేవి తృప్తితో వెళ్ళిపోయింది.

శివుని మాట ప్రకారం మన్మథుడు రుక్మిణీదేవి గర్భాన ప్రద్యుమ్నుడుగా జన్మించాడు. వీర్య బల పరాక్రమాల్లో తన తండ్రికి ఏ విధంగాను తీసిపోనివాడుగా వర్ధమానుడు కాబోతున్నాడు.

ఆ సమయంలో శంబరుడనే రాక్షసు డుండేవాడు. ఈతడు గొప్ప మాయావి. శ్రీకృష్ణుడి కుమారుడివల్ల తనకు మరణం ఆసన్నమౌతుందని ఎలాగో తెలుసుకున్న శంబరుడు తన మాయాప్రభావంతో ద్వారకానగరం ప్రవేశించి, ఆ బాలుని అపహరించుకునిపోయి సముద్రంలో పారేసి వెళ్ళిపోయాడు. రుక్మిణీదేవి తన బిడ్డను కానక, దుఃఖంతో పరితపించిపోయింది.

సముద్రంలో పారవేయబడ్డ బాలుని ఒక పెద్దచేప మింగింది. ఇతర చేపలతోపాటు అదీ జాలరుల వలలో పడింది. అంత పెద్దచేపను చూసిన జాలరులు ఆశ్చర్యపడి దాన్ని శంబరుడికి కానుకగా యిచ్చారు. దాన్ని వండమని ఆ రాక్షసుడు వంటవాడి కిచ్చాడు. వా డా చేపను కోసినప్పుడు దాని కడుపులో అందమైన బాలుడు కనిపించాడు. వెంటనే వంటవాడు శంబరుడి దాసిగా వుంటున్న మాయావతికి యీ విషయం చెప్పాడు. అందా లొలికే ఆ బాలుని చూడగానే మాయావతికి ప్రేమ పుట్టుకువచ్చింది. ఆమె బాలుని ఆప్యాయంగా పెంచుకోసాగింది. ప్రద్యుమ్నుడు సుందర యువకుడుగా రూపొందాడు. ఒక రోజు నారదుడు అక్కడి కొచ్చి ఆ బాలు డెవరని మాయావతి నడిగాడు. ఆమె జరిగిన వృత్తాంతం తెలియచెయ్యగా, నారదుడు నవ్వాడు. తర్వాత బాలుడి గూర్చిన యథార్థం ఆమెకు చెప్పాడు. అంతేకాదు, ఆమె రతీదేవి అనీ, శివుని మాట ప్రకారం తన భర్తతో సమాగమానికి వేచివున్న విషయం కూడా ఆమెకు తెలిపాడు. కొంత కాలానికి ఆ బాలుడు యువకుడయ్యాడు. ఆతడి సుందరరూపం యువతీ జనాన్ని ఆకర్షించసాగింది. రతీదేవి అతడిపై వలపు ప్రకటించింది. అప్పుడు ప్రద్యుమ్నుడు "నువ్వు నన్ను నీ కుమారుడిగా పెంచుకున్నావు గదా! నీ విలా మాట్లాడటం ధర్మమా?" అన్నాడు. అందుకు రతీదేవి 'ప్రాణేశ్వరా! నువ్వు నా కుమారుడివి కావు. నువ్వు శ్రీకృష్ణుడి కుమారుడవు. నీవు పుట్టగానే శంబరుడు నిన్ను అపహరించి తీసుకెళ్ళి సముద్రంలో పారేశాడు. నిన్నొక చేప మింగింది. నీ వా చేప కడుపునుండి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బయటపడ్డావు. నీది మన్మథుని పునర్జన్మ. అప్పుడు నేను నీ భార్య రతీదేవిని. ఇక నీవు చెయ్యవలసిన పని యిది: ఈ రాక్షసుడు గొప్ప మాయావి. దుర్మతి. యుద్ధంలో దేవతలు కూడా నిర్జించలేరు. మోహనాది మాయల ద్వారానే వీడిని చంపాలి?' అంటూ ఆమె అతడికి సర్వ శత్రుమాయావినాశినియైన మహామాయా విద్య నుపదేశించింది.

పిదప ప్రద్యుమ్నుడు శంబరునితో యుద్ధానికి తల పడ్డాడు. శంబరుడు ప్రద్యుమ్నుని గదతో కొడితే, ప్రద్యుమ్నుడు ఆ గదను భగ్నంచేసి, తన గదను శత్రువుపై ప్రయోగించాడు. కోపంతో శంబరుడు రాక్షసమాయ నాశ్రయించి, ఆకాశానికెగిరి, ప్రద్యుమ్నునిపై బాణవర్షం కురిపించాడు. ప్రద్యుమ్నుడు చలింపక సర్వమాయావినాశినియైన మహామాయా విద్య ప్రయోగించి ఆ బాణవర్షాన్ని వారించాడు. తక్షణం వాడియైన తన ఖడ్గంతో శంబరుడి శిరస్సును ఛేదించాడు.

ఆకసంలో ఎగరడం నేర్చిన మాయావతి ప్రద్యుమ్నుని తీసుకుని తిన్నగా ద్వారకకు వచ్చేసింది. అంతఃపురంలోకి రాగానే అక్కడున్న వాళ్ళు ప్రద్యుమ్నుని చూసి శ్రీకృష్ణుడని భ్రమపడ్డారు. పిదప రుక్మిణీదేవి వచ్చి చూసి, 'ఈతడు నా కుమారుడిలా వున్నాడు. నేను నా బిడ్డను నీళ్లు పోసి పురిటింటి నడుమ పడకమీద పడుకోబెట్టి పాలిచ్చి నిద్రపుచ్చగా, నా బాలుని ఏ పాపాత్ముడో అపహరించుకు పోయాడు. అప్పటికి శిశువుకు ఈ ఆకారం, వర్ణం, యీ రీతి నవ్వు, చూపు, స్వరం, గాంభీర్యం, కాంతి వుండేది. ఆ శిశువు తప్పకుండా యీతడే అయివుంటాడు. వేరొకనికి నా భర్త పోలిక వుండదు. ఈతడిపై నా కెంతో వాత్సల్యం కలుగుతోంది' అని ఆందోళనపడసాగింది. ఆ సమయంలో నారదుడు వచ్చి శంబరుడు ప్రద్యుమ్నకుమారుని తీసుకెళ్ళిన ఆదిగా వివరాలన్నీ తెలిపాడు. రుక్మిణీదేవి తన కుమారుని చూసి పరమానందభరితురాలై, తన కోడలి గుణాలను మెచ్చుకుంది. ద్వారకా వాసులంతా ఆనందించారు.

స్యమంతకమణి వృత్తాంతం

సత్రాజిత్తు అనే రాజు వుండేవాడు. ఆతడు సూర్యుని ఉపాసించి 'స్యమంతకమణి' అనే ఒక అద్భుతమైన మణిని సంపాదించాడు. ఆ మణిని మెడలో ధరిస్తే ఆతడు సూర్యుడిలా ప్రకాశించేవాడు. సూర్యునిలా వెలుగులు చిమ్మేది ఆ స్యమంతకమణి. క్రమంగా యీ అద్భుతమైన మణిని గురించి అందరికీ తెలియవచ్చింది. ఆ రత్నం వుండే ప్రాంతంలో మహామ్మారిలాంటి రోగాలు, అరిష్టాలు, దుర్భిక్షాలు వుండవు. అది రోజుకు ఎనిమిది బారువల బంగారం యిస్తూ వుంటుంది. సత్రాజిత్తు ఆ స్యమంతకమణిని తన పూజాగృహంలో వుంచి, రోజు పూజించేవాడు. ఆ అద్భుతరత్నంవల్ల సత్రాజిత్తు మహా ధనవంతుడై పోయాడు. దానితోపాటు మదం కూడా పెరిగింది.

ఒకనాడు శ్రీకృష్ణుడు సత్రాజిత్తుతో యదాలాపంగా 'నీ స్యమంతకమణిని మన రాజు ఉగ్రసేనుడికి బహూకరిస్తే, మన రాజ్యానికంతా ఎంతో మేలు కలుగుతుంది' అన్నాడు. కానీ సత్రాజిత్తు శ్రీకృష్ణుడి సలహాను ఆమోదించలేదు.

సత్రాజిత్తు తమ్ముడైన ప్రసేనుడు యీ మణిని ధరించి వేటకు అడవికి వెళ్ళాడు. అడవిలో ఒక పెద్ద సింహం అతడి మీదపడి, అతన్ని, అతడి గుర్రాన్ని చంపేసింది. ఆ స్యమంతకమణి ఆ సింహాన్ని బాగా ఆకర్షించింది. అది దాన్ని నోట కరుచుకుని ఒక గుహలో ప్రవేశించింది. అప్పుడు భల్లూక రాజైన జాంబవంతుడు ఈ తతంగమంతా గమనిస్తూ వున్నాడు. అతడు ఆ గుహలోకి ప్రవేశించి సింహంతో తల పడి దాన్ని చంపి, ఆ స్యమంతకమణిని తన ప్రియపుత్రిక జాంబవతి ఆడుకోవడానికి బంతిలా వుంటుందని తన గుహకు తీసుకెళ్ళిపోయాడు.

తన వద్ద మణిని తీసుకుని వేటకు వెళ్ళిన ప్రసేనుడి కోసం సత్రాజిత్తు ఆతురతతో ఎదురు చూడసాగాడు. రాత్రంతా గడిచినా కూడా అతడు తిరిగి రాకపోవడంతో సత్రాజిత్తు కొంత మంది పరివారంతో తమ్ముని వెదకడానికి అడవి కెళ్ళాడు. ఆ కీకారణ్యం మధ్య ప్రసేనుడి మృతశరీరం కనబడింది. కానీ స్యమంతకమణి దొరకలేదు. అప్పుడు సత్రాజిత్తు 'నా తమ్ముడు చంపబడ్డాడు. బహుశా స్యమంతకమణిని కాజేయడానికి శ్రీకృష్ణుడే యితణ్ణి చంపివుంటాడు' అని అందరితో అనసాగాడు.

ఈ నిందావాక్యాలు క్రమంగా కృష్ణుని చెవిలో పడ్డాయి. తనకు వాటిల్లిన అపనిందను తొలగించుకోవడానికి శ్రీకృష్ణుడు తన అనుచరులతో ప్రసేనుని మరణంలోని రహస్యాన్ని

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బట్టబయలు చెయ్యాలని అడవికి వెళ్ళాడు. ప్రసేనుడు చచ్చి పడివున్న ప్రదేశం గాలించి చూస్తే, ప్రక్కనే సింహం పాద ముద్రలు కనిపించాయి. ఆ అడుగు జాడలను అనుసరిస్తూ వెళితే చాలా దూరంలో ఆ సింహం మృతకళేబరం కనిపించింది. అక్కడి నుండి ఒక భల్లూకం అడుగుజాడలు మొదలయ్యాయి. వాటిని అనుసరిస్తూ వెళితే అది వారిని ఒక పెద్ద గుహ ముఖద్వారం వద్దకు తీసుకెళ్ళాయి. గుహలో పూర్తిగా అంధకారంగా వుండటంవల్ల ఏమీ కనిపించలేదు. తన అనుచరులు గుహ లోపలికి రావడానికి సాహసించరని కృష్ణుడికి తెలుసు. అందువల్ల కృష్ణుడు వారి నక్కడే వేచివుండమని తాను మాత్రం సాహసంతో గుహలో ప్రవేశించాడు. బాగా లోపలికి వెళ్ళాక ఒక అందమైన అమ్మాయి స్యమంతకమణితో ఆడుకోవడం చూశాడు. ఆ మణిని తీసుకోవడానికి కృష్ణుడు ఆమెను సమీపించినపుడు, ఆ బాలిక పెద్దగా అరవసాగింది. అప్పుడు భయంకర కోపంతో జాంబవంతుడు, ముందు నిలబడివున్నది తన ప్రభువైన భగవంతుడని తెలుసుకోలేక, ఆయనతో యుద్ధానికి తలపడ్డాడు. వారిద్దరికీ యిరవై ఎనిమిది రోజులపాటు ఘోరయుద్ధం జరిగింది. మొదట ఆయుధాలు, తర్వాత శిలలు, ఆ తర్వాత పెద్ద వృక్షాలతో పోరాడాక, బాహుయుద్ధం జరిగింది. శ్రీకృష్ణుడి బలమైన ముష్టిఘాతాలతో అత్యంత శక్తివంతుడైన జాంబవంతుడి శరీరంలోని ఎముకలన్నీ దాదాపు విరిగిపోయే స్థితికి వచ్చాయి. తన శక్తినంతా పూర్తిగా కోల్పోయినప్పుడు,

హఠాత్తుగా తనతో పోరాడుతున్నది సాక్షాత్తు భగవంతుడేనన్న స్ఫురణ కలిగింది. తన ప్రభువు శ్రీరామచంద్రుడే యిప్పుడు శ్రీకృష్ణుడుగా అవతరించాడని గ్రహించాడు. సాష్టాంగపడి నమస్కరిస్తూ, 'ప్రభూ! నీ వెవరివో నా కిప్పుడు తెలిసిపోయింది. నువ్వు శ్రీమన్నారాయణుడవు. నా ప్రభువైన శ్రీరామచంద్ర మూర్తివి నువ్వే' అంటూ స్తుతించసాగాడు.

శ్రీకృష్ణుడు తామరలలాంటి తన చేతులతో జాంబవంతుడి హీనమైన శరీరాన్ని స్పృశించిన వెంటనే శరీర బాధలన్నీ మటుమాయమై నూతనశక్తి పొందాడు. 'ఓ భల్లూక రాజా! ఈ మణిని నే నపహరించానని తామసులు నన్ను నిందించారు. ఆ నిందను తప్పించడానికి దీన్ని వెదకుతూ నీ గుహకు వచ్చాను' అన్నాడు కృష్ణుడు.

జాంబవంతుడికి యిప్పుడు విషయమంతా అర్థమయింది. ఆతడు భక్తితో స్యమంతకమణినే కాక తన కుమార్తె జాంబవతి అనే కన్యారత్నాన్ని కూడా శ్రీకృష్ణుడికి కానుకగా సమర్పించాడు.

శ్రీకృష్ణుని వెంట వచ్చిన వాళ్ళు గుహద్వారం వద్ద పండ్రెండు రోజులు వేచివుండి, దుఃఖంతో మరలిపోయారు. కృష్ణుని కుటుంబమంతా భయభ్రాంతులై దుర్గాదేవిని ప్రార్థించసాగారు. అంతలో కృష్ణుడు జాంబవతితోపాటు తిరిగి వచ్చాడు. శ్రీకృష్ణుని చూసిన వారి ఆనందం అవధులు దాటింది.

శ్రీకృష్ణుడు సత్రాజిత్తును రాజసభకు రప్పించి, జరిగిన వృత్తాంతం తెలిపి, స్యమంతకమణిని ఆతడి కిచ్చాడు. సత్రాజిత్తు సిగ్గుతో తల వంచుకుని, మణిని గైకొని తాను అనాలోచితంగా కృష్ణునిపై నిందమోపినందుకు పశ్చాత్తాపపడసాగాడు. 'ఏ విధంగానైనా సరే యీ పాపానికి పరిహారం చేసుకోవాలి, మళ్ళీ తన ప్రాణాలు ధారపోసియైనా ఆతడి మైత్రి సంపాదించాలి' అని తీర్మానించి, తుదకు తన పుత్రికారత్నం సత్యభామను శ్రీకృష్ణున కిచ్చి వివాహం చేయించాడు. ఆ శుభసందర్భంలో స్యమంతకమణిని కూడా కృష్ణుడికి కానుకగా అర్పించాడు. కానీ శ్రీకృష్ణుడు 'ఈ మణిని సూర్యుడు నీ కిచ్చాడు కాబట్టి దీన్ని నీ వద్దే వుంచుకో. నీ విచ్చిన కన్యామణియే చాలు' అన్నాడు. ఎనలేని ఆనందంతో సత్యభామ శ్రీకృష్ణుని పరిణయ మాడింది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సత్రాజిత్తు చంపబడటం

శ్రీకృష్ణుడు ఎప్పుడూ తన అత్త కుంతీదేవినీ పాండవులనూ తలచుకుంటూ వుండేవాడు. ఒకరోజు పాండవులు కుంతీదేవితో కూడా లక్కయింట్లో దగ్ధమైపోయారనే వార్త వచ్చింది. పాండవులు సురక్షితంగా వున్నారని తనకు తెలిసినా, కృష్ణుడు బలరాముడితోపాటు హస్తినాపురానికి వెళ్ళి ధృతరాష్ట్రాదులను కలిసి వారికి దుఃఖోపశమనం కలుగ చేయ సాగాడు.

శ్రీకృష్ణుడు ద్వారకలో లేని యీ సమయంతో ఒక

ok Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దుర్ఘటన జరిగింది. అనేక మంది యువరాజులు అంద చందాలలో మేటియైన సత్యభామను తన దానినిగా చేసుకోవాలని ఆశించారు. అలాంటి వాళ్ళలో కృతవర్మ ఒకడు. ఒక సారి అతడు సత్యభామను తన కిమ్మని అడిగాడు కాని సత్రాజిత్తు నిరాకరించాడు. సత్యభామను కృష్ణుడి కిచ్చి వివాహం చేయడంతో కృతవర్మ కోపోద్రిక్తు డయ్యాడు. సత్యభామను పెళ్ళి చేసుకోవాలని కలలుగన్న వారిలో శతధన్వుడింకొకడు. ఒకప్పుడు కృష్ణుని భక్తుడుగా వున్న అక్రూరుడు సత్రాజిత్తు వద్ద వున్న స్యమంతకమణిని చూసి చాలా అసూయపడ్డాడు. అసూయాద్వేషాలు ఎంత మంచి వారినైనా ప్రలోభానికి గురిచేసి, దారి మళ్ళిస్తవని చెప్పడానికి అక్రూరునే

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

ఉదాహరణగా చెప్పవచ్చును. ఎందుకంటే ఆ స్యమంతకమణిని తాను కాజేయాలని యింతటి భక్తుడూ తలచాడు. అంతేకాదు తాను సత్యభామను వరించాలని కూడా చూశాడు. ఇప్పుడు బలరామకృష్ణులు ద్వారకలో లేరని వినగానే అక్రూర కృత వర్మలు శతధన్వునికి యిలా ఉద్బోధ చేశారు: 'చూడు! ఆ సత్రాజిత్తు మన నందరనీ మోసగించాడు. అతడిమీద ప్రతీకారం తీర్చుకోవడానికి యిదే మంచి తరుణం! అతణ్ణి వెంటనే హత్య చెయ్యాలి.'

ఇలా ఆ దుష్టులచే రెచ్చగొట్టబడిన శతధన్వుడు స్యమంతకమణి తనకు లభిస్తుందనే దురాశతో గాఢనిద్రలో వున్న సత్రాజిత్తును దారుణంగా నరికి చంపేశాడు. స్యమంతకమణిని అపహరించుకుని పరుగుతీశాడు.

తండ్రి మృతదేహాన్ని చూడగానే సత్యభామ ఎంతో దుఃఖించింది. వెంటనే ఆమె హస్తినాపురానికి వెళ్ళి కృష్ణుడికి తన తండ్రి మరణ వార్త తెల్పింది. ఆ దుఃఖవార్త వినగానే కృష్ణుడు, బలరామ సత్యభామలతో ద్వారకకు తిరిగి వచ్చి, శతధన్వుణ్ణి పరిమార్చి, ఆ మణిని అతడి నుండి తీసుకునేందుకు చర్యలు తీసుకున్నాడు.

కృష్ణుడి ప్రయత్నం తెలిశాక శతధన్వుడు భయపడి, కృతవర్మ సాయంకోరాడు. అతడు కృష్ణుడికి భయపడి సాయం నిరాకరించాడు. తరువాత శతధన్వుడు అక్రూరుడి వద్దకు వెళ్ళాడు. కృష్ణుడి శక్తి తెలిసిన వారెవ్వరూ కృష్ణుడికి కోపకారణమవటానికి సమ్మతించరు అంటూ వెనుకంజ వేశాడు. చేసేదిలేక మణిని అక్రూరుడి వద్ద భద్రపరచి, శతధన్వుడు ద్వారక నుంచి గుర్రం మీద పలాయన మయ్యాడు.

బలరాముడు కృష్ణుడు తమ రథాల మీద శతధన్వుణ్ణి వెన్నంటారు. మిథిలను చేరగానే శతధన్వుడి గుర్రం నేల కొరిగింది. అక్కణ్ణుండి అతడు వేగంగా పరుగెత్తసాగాడు. చివరికి కృష్ణుడు తన చక్రంతో శతధన్వుడి తల నరికేశాడు. మణికోసం అతడి దుస్తులు వెతికాడు.

కాని స్యమంతకమణి అతడివద్ద లేదు. బలరాముడు మిథిలలోనే వుండిపోగా, కృష్ణుడు ద్వారకకు మరలి పోయాడు.

శతధన్వుణ్ణి ఈ పనికి పురమాయించిన అక్రూరుడు, కృతవర్మ, అతడి వధవార్తవిని భయాందోళనలతో ద్వారకనుండి పారిపోయారు. కృష్ణుడు అక్రూరుడి కోసం వార్తాహరులను పంపి అతడిని ద్వారకకు రప్పించాడు. అక్రూరిడిని గౌరవిస్తూ అతడితో యిలా అన్నాడు: 'ఓ అక్రూరా! స్యమంతకమణిని శతధన్వుడు నీ వద్ద భద్రపరిచాడని నేను తెలుసుకున్నాను. కాని చాలా మంది అది నా వద్దే వుందను కుంటారు. కాబట్టి యీ అపవాదును తొలగించుకోడానికి, నువ్వు బహిరంగంగా ఆ మణిని ప్రజలకు చూపించు.'

మంచి మాటలతో కరిగిపోయిన అక్రూరుడు ఆ మణిని కృష్ణుడికి అందించాడు. ప్రజలందరికీ ఆ మణిని ప్రదర్శించి తనమీది మచ్చను తొలగించుకొని, కృష్ణుడు దాన్ని అక్రూరుడికే యిచ్చివేశాడు

స్యమంతకమణి కథను చదివిన వారికి అపవాదులు పాపాలు తొలగిపోయి ప్రశాంతత నెలకొంటుందని జనశ్రుతి.

శ్రీకృష్ణుడికి చేరిన ప్రార్థనల సందేశం

ఒకసారి శ్రీకృష్ణుడు రాజసభలో వున్నప్పుడు ఒక దూత వచ్చాడు. ఆతడు శ్రీకృష్ణుడికి పాదాభివందనం చేసి యిలా విన్నవించాడు: 'జరాసంధుడి వద్ద బందీలైవున్న అనేకమంది రాజుల పంపున వారి దూతగా మీ వద్దకు వచ్చాను. శివభక్తుడైన జరాసంధుడు వందమంది రాజుల తలలను హారంగా అమర్చి శివునికి సమర్పిస్తానని ప్రతిజ్ఞపూనాడు. అందుకోసం అనేకమంది రాజులను ఓడించి, వారిని బంధించాడు. బందీలైన రాజుల సంఖ్య యింకా వంద కాలేదు. కాబట్టే వారింకా ప్రాణాలతో వున్నారు. వారి ప్రార్థన యిది: 'శ్రీకృష్ణా! నువ్వు ఆపద్బాంధవుడవనీ, అనాథరక్షకుడవనీ, అసమాన ధైర్యసాహసోపేతుడవనీ విని నీ శరణుజొచ్చాము. మమ్ము ఎలాగైనా నువ్వే ఉద్ధరించాలి. నీవు తప్ప అన్యశరణ్యం లేదు అని మీతో విన్నవించమన్నారు.'

ఆ సమయానికి 'నారాయణ, నారాయణ' అంటూ తంబుర మీటుతూ నారదుడు అక్కడికి వచ్చాడు. శ్రీకృష్ణుడు ఆయన్ను సాదరంగా ఆహ్వానించి 'నారదా! త్రిలోక సంచారివైన నీ రాకవల్ల ధన్యుల మయ్యాము. నీకు తెలియని విషయాలంటూ వుండవు కదా!' అన్నాడు.

అప్పుడు నారదుడు 'కృష్ణా! నువ్వు సామాన్యుడిలా, ఏమీ ఎరుగనివాడిలా మాట్లాడినా, నీ వెవరో నాకు తెలుసు. ఈ లోకంలోనేగాక, ముల్లోకాల్లో చీమ చిటుక్కుమన్నా కూడా

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నీకు తెలుస్తుంది. ఐనా, నువ్వడిగావు కాబట్టి చెబుతున్నాను! కుంతీదేవి కుమారుడైన యుధిష్ఠిరుడు రాజసూయ యాగం చెయ్యాలని సంకల్పించి వున్నాడు. అందులో అగ్రతాంబూలం నువ్వే స్వీకరించాలని ఆయన ఆకాంక్ష. నువ్వు తప్పకుండా యాగరక్షణకు వెళ్ళాలి' అన్నాడు.

దానికి కృష్ణుడు పద్మాలవంటి తన విశాలనేత్రాలతో ఉద్ధవుడి వైపు చూస్తూ 'ఉద్ధవా! నీవు చాలా బుద్ధిమంతుడివి. మా హితాభిలాషివి, ఇప్పుడు మన కర్తవ్యం ఏమిటో చెప్పు!' అన్నాడు.

ఉద్ధవుడు వినమ్రతతో యిలా అన్నాడు: 'కృష్ణా! యిప్పుడు నీ ముందున్న రెండు పనులూ ప్రాధాన్యాలైనవే. ధర్మరాజు యాగరక్షణా నీ కర్తవ్యమే, ఎందరో రాజులను నిష్కారణంగా చెరపట్టిన దుష్టజరాసంధుని వధించి ధర్మస్థాపనం చెయ్యడమూ నీ కర్తవ్యమే. కానీ నా అభిప్రాయం ఏమిటంటే - ప్రపంచంలో వున్న మహారాజు లందరినీ ఎదిరించి, జయించి



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

నవాడే రాజసూయయాగం చేయ సమర్థుడు. అలా అయితే ఆతడు జరాసంధుని కూడా యుద్ధంలో ఓడించాలి కదా! అందువల్ల నువ్వు యుధిష్ఠిరుని వద్దకు వెళ్ళి జరాసంధునితో యుద్ధానికి తలపడి వాడిని హతమార్చమను. అపుడు ఒక దెబ్బతో రెండు పిట్టలన్నట్లు రెండు పనులూ అయిపోతాయి. జరాసంధుడు వెయ్యి ఏనుగుల బలం గలిగిన మహాయోధుడు. అట్టి బలశాలిని వధించడం ధర్మరాజుడి తమ్ముడైన భీమసేనుడికి మాత్రమే సాధ్యమవుతుంది. అందువల్ల భీముడు వెళ్ళి జరాసంధుని యుద్ధానికి ఆహ్వానిస్తే, ఆతడు క్షత్రియధర్మం ప్రకారం తప్పకుండా ద్వంద్వయుద్ధానికి తలపడతాడు. అప్పుడు భీముడు అతణ్ణి సంహరిస్తాడు.'

ఉద్ధవుడి బుద్ధికుశలతకు అందరూ మెచ్చుకున్నారు. అప్పుడు శ్రీకృష్ణుడు ఆ దూతతో 'చెరబెట్టబడ్డ రాజులందరినీ త్వరలో విడిపించేలా చూస్తానని వారితో చెప్పు' అని పంపేశాడు.

నారదుడు కూడా వచ్చిన పని అయిపోవడంతో 'నారాయణ, నారాయణ' అనుకుంటూ వెళ్ళిపోయాడు.

శ్రీకృష్ణుడు ఇంద్రప్రస్థానికి రావడం

శ్రీకృష్ణుడు రాజసూయ యాగానికి వెళ్ళడానికి తగిన సన్నాహాలు చేయించాడు. దారుకుని పిలిపించి రథం సిద్ధం చేయించాడు. అంతఃపుర కాంతలు, శ్రీకృష్ణుని పుత్రులు, బంధు మిత్రులు కూడా ఆయనతో బయలుదేరారు. చాలా దూర ప్రయాణం తర్వాత వారా నగరం దాపులకు చేరుకున్నారు. శ్రీకృష్ణుడి రాక తెలుసుకుని ఎనలేని ఆనందంతో ధర్మజుడు తన సోదరులతోను, బంధు మిత్రులతోను, గురు సచివ పురోహితులతోను, సేవకులతోను ఆయన కెదురేళ్ళాడు. శంఖ ధ్వనులు మిన్నుముట్టాయి. గాయకుల స్తోత్రగానాలు వీనులవిందు చేశాయి. ధర్మజుడు శ్రీకృష్ణుని పలుసార్లు గాఢాలింగనం చేసుకుని ఆనంద బాష్పలోచనుడయ్యాడు. ధర్మంకోసం తమ సర్వస్వాన్నీ త్యాగం చెయ్యడానికి సిద్ధంగా వున్న పాండవులంటే శ్రీకృష్ణుడికి ఎనలేని ప్రీతి. భీమార్జునులు శ్రీకృష్ణుని ఆలింగనం చేసుకున్నారు. వయస్సులో పిన్నలైన నకుల సహదేవులు శ్రీకృష్ణుడికి దండప్రణామాలు చేశారు. చక్కగా అలంకరింపబడిన రాజమార్గంలో వెళుతున్నప్పుడు పురకాంతలు లాజలను, పువ్వులను ఆతనిపై

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

చల్లారు. కుంతీదేవిని శ్రీకృష్ణుడు కలుసుకున్నప్పుడు ఆమె పరమానంద భరితురాలై ఆతన్ని కౌగిలించుకుంది. తన మేనత్తకు కృష్ణుడు ప్రణామం చేశాడు. ద్రౌపది కృష్ణుడికి నమస్కరించింది. తర్వాత గోవిందుని భార్యలైన రుక్మిణి మొదలైన వారికి సకలోపచారాలు చేసింది.

ధర్మజుడు శ్రీకృష్ణుని, ఆయన పరివారాన్ని సముచిత భవనాల్లో విడియింపచేసి, వివిధోపచారాలతో గౌరవించాడు.



రాజసూయ యాగాన్ని గూర్చి మంత్రాలోచన

ఒకనాడు ధర్మజుడు నిండుకొలువులో వున్నప్పుడు వినమ్రతతో శ్రీకృష్ణుని చూసి 'వాసుదేవా! నాకు రాజసూయ యాగం చేయాలనే సంకల్పం కలిగింది. దాన్ని నిర్వహించడానికి నీ కంటే సాయపడే ఆత్మబంధువు మరొకరు లేరు. నేను నిన్నే నమ్ముకొన్నాను' అన్నాడు.

అప్పుడు శ్రీకృష్ణుడు 'నీ సంకల్పం సముచితంగా వుంది. నీ సోదరులు దివ్యాస్త్రకోవిదులు. ఈ ప్రపంచాన్నే జయించి వస్తారు. కానీ ఒక్క విషయం గురించే ఆలోచించాల్సి వుంది' అన్నాడు.

'అదేమిటి కృష్ణా?' అంటూ ఆత్రంగా అడిగాడు ధర్మరాజు.

శ్రీకృష్ణుడు అందరి వంకా ప్రశాంతంగా చూస్తూ 'అదే, జరాసంధుడి విషయం, నా బద్ధవిరోధి' అన్నాడు.

విస్తుపోయాడు ధర్మజుడు. జరాసంధుణ్ణి జయించడం దుర్లభమని అతనికి తెలుసు. 'కృష్ణా! ఆతన్ని ఎందువల్ల జయించలేకపోతున్నాం? నువ్వు కూడా అతన్ని పదునెనిమిది సార్లు ప్రాణాలతో విడిచిపెట్టేశావు కదా!' అని అడిగాడు.

'దానికి రెండు కారణా లున్నాయి. మొదటిది అతడి జన్మరహస్యం. రెండవది అతడి శివభక్తి. కానీ జరాసంధుని చంపడానికి మార్గముంది' అన్నాడు.

అప్పుడు ధర్మజుడు 'నువ్వు చెప్పేది అర్థం కావడం లేదు. వివరంగా చెప్పు' అన్నాడు.

జరాసంధుని వృత్తాంతం

శ్రీకృష్ణుడు జరాసంధుడి వృత్తాంతం యిలా చెప్పసాగాడు: 'బృహద్రథుడనే రాజు వుండేవాడు. ఆతడికి చాలా కాలం పిల్లలు కలుగలేదు. ఒకసారి ఆతడు అరణ్యంలో ఒక మహర్షిని దర్శించాడు. రాజు వృత్తాంతం విని ఆ మహర్షి ఒక పండు చేతి కిస్తూ 'రాజా! ఈ పండు నీ పట్టమహిషి కివ్వు. ఆమెకు చక్కని మగబిడ్డ పుడతాడు. ఆ శిశువు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ధైర్యసాహసాల్లో సాటిలేని మేటివా డౌతాడు. పరమేశ్వరునికి ప్రీతిపాత్రుడవుతాడు.' అన్నాడు.

మహారాజుకు యిద్దరు భార్యలు. అందువల్ల ఆ పండును రెండు భాగాలు చేసి యిద్దరికీ పంచి యిచ్చాడు. కాలక్రమంలో వారిద్దరూ ప్రసవించారు. కానీ వారికి సగం శిశువే జనించింది. శరీరంలో సగం మాత్రమే వున్న ఆ శిశువులు చూడడానికి కూడా మనసొప్పలేదు. నిర్జీవంగా వున్న ఆ రెండు శరీర భాగాలను విసుగుతో మహారాజు ఒక మురికి కాలువలో పడవేయించాడు.

ఆ సమయంలో జర అనే రాక్షసి అక్కడికి వచ్చింది. అది ప్రతిరాత్రీ నగరంలో ప్రవేశించి దొరికిన దాన్ని తింటూండేది. ఆ రాత్రి రెండు చీలికలుగా పడివున్న శిశువును చూసి కాస్త ఆశ్చర్యపోయింది. ఆమె రెండు భాగాలను ఒకటిగా అతికించింది. ఏమి ఆశ్చర్యం! తక్షణం ఆ శిశువుకు ప్రాణాలు వచ్చి, ఏడ్వసాగింది. చీలిన రెండు భాగాలు ఒకటిగా అతుక్కుపోయాయి. ఆ శరీరం ప్రాణవంతమైంది. అప్పుడా రాక్షసి ఆ బిడ్డను మహారాజు వద్దకు తీసుకెళ్ళి 'ఇదిగో నీ బిడ్డ'అంటూ అందించింది. రాజు పరమానందభరితుడయ్యాడు. జర అనే రాక్షసివల్ల ఒకటి కాబడ్డ ఆ శిశువుకు జరాసంధుడని పేరు వచ్చింది. ఇప్పుడా జరాసంధుడు శివానుగ్రహంతో సాటిలేని యోధుడుగా వున్నాడు.'

జరాసంధుని వృత్తాంతం విని అందరూ ఆశ్చర్యపోయారు.

Sri Vidyabharathi Book Centre, Sri

CC-O. In Public Domain. Digitized by eGangotri

జరాసంధునితో ద్వంద్వ యుద్ధం

శ్రీకృష్ణుడు జరాసంధుణ్ణి పరిమార్చడానికి ఒక పథకం వేశాడు. ఉద్ధవుడి సలహా ప్రకారం భీముడు, అర్జునుడు, కృష్ణుడు బ్రాహ్మణ వేషాలతో జరాసంధుడి వద్దకెళ్ళారు. అప్పుడు మధ్యాహ్న సమయం. జరాసంధుడు శివపూజ పూర్తిగావించి బ్రాహ్మణులకు దక్షిణ లిస్తున్నాడు. బ్రాహ్మణ వేషంలో వున్న యీ ముగ్గురూ, 'అయ్యా! మేం చాలా దూరం నుంచి వచ్చిన వాళ్ళం. మా కోరిక తీరుస్తారన్న గంపెడాశతో వున్నాం' అన్నాడు.

జరాసంధుడు వారి చక్కని రూపాలను, దేహదార్ఢ్యాన్ని, గంభీర భాషణలను గమనించి, 'మీరు నిస్సంశయంగా బ్రాహ్మణ వేషధారులైన క్షత్రియులే! వీళ్ళను ఎక్కడో చూసినట్లుంది. అయినా వీరి కోరిక తప్పకుండా తీరుస్తాను' అని తీర్మానించుకున్నాడు. తర్వాత వారితో 'ఓ భూసురులారా! మీ కోరిక తెల్పండి. నా తల కావాలన్నా త్రుంచి యిస్తాను' అన్నాడు.

అప్పుడు శ్రీకృష్ణుడు 'ఓ భూపతీ! నీ వా తీర్మానానికి వచ్చినప్పుడు మాకు యుద్ధభిక్ష పెట్టు. బ్రాహ్మణులం కాము, క్షత్రియులం. ఈతడు కుంతీపుత్రుడు, యీతడు అతడి తమ్ముడు అర్జునుడు, నేను కృష్ణుణ్ణి' అన్నాడు.

ఆ మాటలకు జరాసంధుడు నవ్వుతూ 'కృష్ణా! నేను నీతో యుద్ధం చెయ్యను, నువ్వు పిరికివి. రణరంగంలో నన్ను గెలవలేక భయపడి అనేకమార్లు పారిపోయావు. మధురను విడిచిపెట్టి సముద్ర మధ్యంలో దాక్కున్నావు. నీ పౌరుషం నాకు క్రొత్తకాదు. యుద్ధంలో నా ముందు నిలబడలేవు. అర్జునుడు భుజబల పరాక్రమం కలిగినవాడైనా, నాకంటె చిన్నవాడు. ద్వంద్వ యుద్ధం సమానులతోనే చెయ్యాలి. దీనికి భీముడే తగినవాడు. ఇతడినే ఎదిరిస్తాను' అంటూ వెంటనే రెండు గదలు తెప్పించి యుద్ధానికి పూనుకున్నాడు.

జరాసంధుడు గద సారించి హుంకారం చేస్తూ, భూమి దద్దరిల్లేటట్లు పాదాలతో తాడిస్తూ, భీముని తాకాడు. ఆతడా దెబ్బను తప్పించుకుని విరోధి మస్తకంపై గదతో కొట్టగా, జరాసంధుడా దెబ్బ తప్పించుకున్నాడు. వారిద్దరూ బోను నుండి వెలువడిన పెద్దపులులలా ఒకరిపై ఒకరు ఉరికి పరస్పరం వీపులు, మూపులు, ముంజేతులు, నడితలలు, తొడలు, మోకాళ్ళు విరిగేటట్లు పోరాడసాగారు. ఇలా పోరుతుండగా వారి గదలు విరిగిపోయాయి. పిదప వాళ్ళు ముష్టియుద్ధానికి తలపడి పిడుగుల్లాంటి పిడికిళ్ళతో పొడుచుకుంటూ డొక్కలు, పిక్కలు కాళ్ళతో నొప్పిస్తూ పోరు సాగించారు. వజ్రాయుధానికి దీటైన పిడికిటి పోట్లతో వారి శరీరాలు రక్తం స్రవించసాగినై, ఇలా యిరవై ఏడు రోజులు ద్వంద్వ యుద్ధం కొనసాగింది. మరుసటి రోజు 'కృష్ణా! జరాసంధుడు నాతో అన్ని విధాలా సాటిగా వున్నాడు. ఈ యుద్ధం యింకా చాలా రోజులు సాగేలా వుంది' అన్నాడు. అప్పుడు కృష్ణుడు తన దివ్యతేజాన్ని భీమునిలో ప్రవేశింపజేసి 'కలతపడకు. ఈ రోజు తప్పకుండా జరాసంధుడు నీ చేతుల్లో మరణిస్తాడు' అన్నాడు.

మళ్ళీ యుద్ధం ప్రారంభమైంది. శ్రీకృష్ణుడు శత్రువును చంపడానికి తగిన ఉపాయం ఆలోచించి, వాయునందనుడు చూస్తూవుండగా ఒక కొమ్మను రెండుగా చీల్చి, జరాసంధుని యిలా చీల్చి చంపమని సూచించాడు. భీముడా రహస్యం గ్రహించి, అమిత పరాక్రమంతో జరాసంధుని పడద్రోసి అతడి కాలును తన కాళ్ళతో త్రొక్కి, రెండు బాహువులతోను రెండవ కాలిని కదలకుండా పట్టుకుని మస్తక పర్యంతం మద పుటేనుగు తాళవృక్షాన్ని చీల్చేలా చీల్చి వేరు వేరు భాగాలుగా చేసి చంపాడు. పౌరజనం అది చూసి హాహాకారాలు చేశారు.

ఇలా జరాసంధుడు మరణించాక శ్రీకృష్ణుడు మాగధునిచే బంధింపబడ్డ రాజు లందరినీ బంధవిముక్తులను చేశాడు. వారంతా శ్రీకృష్ణుని అనేక విధాల స్తుతించారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అప్పుడు శ్రీకృష్ణుడు వారితో 'ఓ భూపాలులారా! మీ రందరూ మీ మీ రాజ్యాలకు తిరిగి వెళ్ళి న్యాయసమ్మతంగా పరిపాలన కొనసాగించండి. దైవభక్తి కలిగి వుండండి. ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకోండి. ధర్మరాజు చేయబోతున్న రాజసూయ యాగానికి మీ రందరూ సాయపడండి' అని హితోక్తులు పలికి, వారిని పంపివేశాడు. తర్వాత కృష్ణుడు భీమార్జునులతో ఇంద్రప్రస్థానికి బయలుదేరాడు.

రాజసూయ యాగం

ధర్మరాజు అప్పటికే తన తక్కిన సోదరులను దిగ్విజయార్థం నలుదిక్కులకు పంపాడు. ధర్మ విగ్రహుడైన ధర్మ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

రాజును గూర్చి అందరికీ తెలుసు కాబట్టి వారి నెవరూ అడ్డగించలేదు. తగిన తరుణంలో శ్రీకృష్ణుడి అనుమతితో ధర్మజుడు రాజసూయ యాగానికి తగిన చోటు ఎన్నుకున్నాడు. యాగానికి ఋషివరేణ్యులైన ద్వైపాయన, భరద్వాజ, గౌతమ, వశిష్ఠ, చ్యవన, వామదేవ, మైత్రేయ, విశ్వామిత్రాది పూజనీయులను ఆహ్వానించాడు. భీష్మ, ధృతరాష్ట్ర, ద్రోణ, కృప, విదురాది పెద్దలను ఆహ్వానించడానికి సహదేవుని హస్తినాపురానికి పంపించాడు. భారతవర్షంలోని భూసురు లందరూ పరమానందంతో ఆ యాగానికి విచ్చేశారు. ధర్మరాజు విధి ప్రకారం యజ్ఞభూమిని బంగారు నాగలితో దున్నాడు. దేవలోకం నుండి ఋషులు కూడా నారదుడితోపాటు అక్కడికి వచ్చారు. అష్టదిక్పాలకులు, సిద్ధ సాధ్య కిన్నెర గరుడ నాగ



Sri Vidyabharathi Book Centre, Sringeri

దేవగణములు వచ్చి ఆ యాగాన్ని చూసి ఆశ్చర్యం పొంది 'ఇదివరకు యింత వైభవంగా ఎవరూ చెయ్యలేదు. శ్రీహరి పాదాలు సేవించే వారు పొందరానిదంటూ ఏమున్నది?' అని కొనియాడారు.

ఇలా రాజసూయ యాగం పూర్తయిన రోజు ధర్మజుడు యాజక సదస్య గురు ద్విజకోటిని పూజించేటప్పుడు అగ్ర పూజకు ఎవరు అర్హులో నిర్ణయింపవలసి వచ్చింది. అప్పుడు సహదేవుడు భగవంతుడు, యదువంశ సంభవుడు అయిన శ్రీకృష్ణుని చూసి 'ఈ మహాత్ముడే అగ్రపూజకు తగిన వాడు. పురుషోత్తముడు, లోకాధీశుడు, అనంతుడు, సర్వశ క్తుడు, చిద్రూపుడు అయిన శ్రీకృష్ణునికి అగ్రపూజ చేసి సంతృప్తిపరిస్తే సర్వలోకాలు సంతృప్తి పొందుతాయి. కాబట్టి ముందుగా శ్రీకృష్ణునే పూజించు' అన్నాడు.

సహదేవుని మాటలు విని అక్కడ చేరిన రాజులు, మునులు, యితరులు సంతోషించి, అలాగే చెయ్యమన్నారు. ధర్మజుడు శ్రీకృష్ణుని పాదాలు కడిగి ఆ జలాన్ని శిరస్సుపై జల్లుకున్నాడు. అతడి సోదరులు, కుంతీదేవి కూడా అలానే చేశారు. తర్వాత ధర్మరాజు శ్రీహరిని రత్నాలతో పూజించి, కాంచన వస్త్రాలు సమర్పించాడు. అప్పుడు జను లందరూ జయజయ ధ్వానాలు చేశారు. పుష్పవృష్టి కురిసింది.

శిశుపాలుని వధ

ఆ సమయంలో దమఘోషుని పుత్రుడైన శిశుపాలుడు శ్రీకృష్ణుడికి చేసే పూజను సహించలేక కోపంతో లేచి నిలబడి సభాసదులతో యిలా అన్నాడు: 'ఆహా! కాలమెలా మారిపోయింది? ఈ బాలుని మాటలతో ప్రాజ్ఞుల బుద్ధులు ఎలా తప్పాయో తెలియకున్నది? పాత్రాపాత్ర నిర్ణయం చేయనేర్చిన జ్ఞానులు, బహువిధ తపోవ్రత నియమ శీలురు, పరతత్వవేత్తలు, అఖిలలోక పూజితులు, పరమయోగీంద్రులు వుండగా వారిని లెక్కగొనక వివేకరహితులై గోపాలబాలుని పూజించడానికి ఎలా సమ్మతించారు? కృష్ణునికి కులగోత్రాలు లేవు. గురువు లేడు. తలిదండ్రు లెవరో నిర్ణయింపలేము. వావివరుసలు లేవు. జారుడు, చోరుడు అయిన యిలాంటి వాడు అగ్రపూజకు ఎలా అర్హుడౌతాడు?

శిశుపాలుడు తన్ను యిలా నిందించినా కృష్ణుడు నక్క అరుపులు లెక్కచేయని మృగరాజులా గంభీరంగా వుండిపో యాడు. కానీ అక్కడి రాజులు, మహర్షులు ఆ మాటలు వినలేక సభాభవనం విడిచి వెళ్ళిపోయారు. పాండవులు కోపోద్రిక్తులై ఆయుధాలు ధరించి శిశుపాలుని పైకి వెళ్ళారు. కానీ కృష్ణుడు వారిని వారించాడు. శిశుపాలుడు డాలు, ఖడ్గం తీసుకుని ముందు కురికాడు. ఇంతలో క్షణమాత్రంలో కృష్ణుడి నుండి దూసుకు వచ్చిన సుదర్శన చక్రం శిశుపాలుడి తలను ఖండించి మెరుపులా మళ్ళీ అదృశ్యమైపోయింది. సభలో హాహాకారాలు చెలరేగాయి. అందరూ ఆశ్చర్యపో

CC-O. In Public Domain. Digitized by eGangotri



తుండగా శిశుపాలుడి దేహం నుండి దివ్యతేజస్సు వెలువడి శ్రీకృష్ణునిలో ఐక్యమైంది. యాగం నిర్విఘ్నంగా కొనసాగింది. ధర్మజుడు ఋత్విక్కులకు సదస్యులకు భూరిదక్షిణ లిచ్చి గౌరవించాడు. తర్వాత ఆహూతులను గొప్పగా సమ్మానించాడు. రాజు లందరూ తమ తమ దేశాలకు వెళ్ళిపోయారు. తరువాత శ్రీకృష్ణుడు ధర్మజునితోపాటు మరికొన్ని రోజులు గడిపి ద్వారకా నగరానికి వెళ్ళిపోయాడు.

సాళ్వునితో సమరం

సాళ్వరాజు శిశుపాలుడి మిత్రుడు. రుక్మిణీదేవి వివాహ సమయంలో శిశుపాలుడికి సహాయంగా వెళ్ళి పరాజితులైన రాజుల్లో యితడూ ఒకడు. అతడు జరాసంధాది మహావీరులు వింటూవుండగా 'భూమ్మీద యాదవు లంటూ లేకుండా చేస్తా' నని ప్రతిజ్ఞ చేసి, ఘోరనియమంతో శివుని గూర్చి తపస్సు చేశాడు. శివుడు ప్రత్యక్షమై వరం కోరుకో మన్నప్పుడు సాళ్వుడు 'మహేశ్వరా! నాకు గరుడ గంధర్వ యక్ష రాక్షస సురేంద్రులకు సాధ్యపడనిదీ, నేను కోరిన చోటికి ఆకాశమార్గంలో పయనించేదీ యైన విమానం ప్రసాదించు' అన్నాడు. శివుడు దేవశిల్పి మయుణ్ణి పిలిచి సాళ్వుడికి అలాంటి విమానం నిర్మించి యిమ్మని ఆదేశించాడు. వెంటనే మయుడు కామగమనమూను, అతివిస్తృతమ్మూ, లోహమయమూ యైన విమానాన్ని నిర్మించి, దానికి సౌభగ మని పేరిడి సాళ్వున కిచ్చాడు.

పరమానందంతో తన రాజధానికి తిరిగి వచ్చిన సాళ్వుడు ద్వారకలో కృష్ణుడు లేడన్న సంగతి తెలుసుకుని, యిదే తగిన సమయమని భావించి పెద్దసేనతో, తన విమానాన్ని ఎక్కి ద్వారకపై దండెత్తాడు. గర్వాంధుడై ద్వారకను నాశనం చెయ్యసాగాడు. ఉపవనాలు ధ్వంసం చేశాడు. బావులు కలుష పరిచాడు. కోటగోడలు పడగొట్టాడు. గోపురాలు దహించాడు ధనం కొల్లగొట్టాడు. ప్రజలను పట్టి బంధించి నానాబాధలూ పెట్టసాగాడు.

భయకంపితులైన యాదవులు కృష్ణుని కుమారుడైన ప్రద్యుమ్నుని శరణు జొచ్చారు. ప్రద్యుమ్నుడు తన సోదరులైన గద, సాంబ, చారుదేష్ణ, శుక, సారణ, కృతవర్మాది వీరులతో వెళ్ళి శత్రువు నెదుర్కొన్నాడు. ఇరుపక్షాల వారికీ ఘోరయుద్ధం జరిగింది. ప్రద్యుమ్నుడు సాళ్వుని సైన్యాన్ని పూర్తిగా దునిమాడాడు. మాయాయుద్ధంలో ఆరితేరినవాడై నందువల్ల, సాళ్వుడి మాయలకు ప్రతిమాయలు పన్నాడు. కాని సాళ్వుడి రథం చూసి దిగ్భ్రమ చెందాడు. ఆ సౌభగ విమానం తన మాయాప్రభావంతో ఒకసారి ఆకాశంలో మరుక్షణం భూమిపై కనిపిస్తోంది. ఒకప్పుడు పర్వతంపై, వెంటనే సముద్రంపై కానవస్తోంది. ఒకసా ఒకటిగాను, మరొకప్పుడు అనేకంగాను అగపడుతోంది. ఇది వరకు ప్రద్యుమ్నుని బాణాలతో దెబ్బతిన్న సాళ్వుడి మంత్రి ద్యుముడు తన గదతో ప్రద్యుమ్నుని భుజంమీద కొట్టేసరికి ప్రద్యుమ్నుడు మూర్ఛపోయాడు. ఆతని సారథి వెంటనే రథాన్ని యుద్ధభూమినుండి దూరంగా తీసుకుపోయాడు. కొంతసేపటికి ప్రద్యుమ్నుడు తేరుకున్నాడు. తన రథం యుద్ధభూమిలో లేకుండటం గమనించి సారథితో 'నువ్వెందుకు రథాన్ని మళ్ళించావు? శత్రువులు నేను భయపడి పారిపోయానని పరిహసిస్తారు కదా!' అన్నాడు. అప్పుడు సారథి 'ప్రభూ! రథికునికి అపాయం కలిగినప్పుడు సారథి ఆతణ్ణి రక్షించాలి. ఆ యుద్ధధర్మాన్ని అనుసరించే నేను రథాన్ని మళ్ళించాను. ఇప్పుడు తేరుకున్నావు కాబట్టి, వెంటనే రథాన్ని యుద్ధభూమికి మళ్ళిస్తాను' అన్నాడు. ప్రద్యుమ్నుడు ప్రచండ కోపంతో రణరంగంలో ప్రవేశించి ద్యుముని కంఠాన్ని తెగగొట్టాడు. ఇలా యిరవైయేడు రోజులు ఘోరయుద్ధం జరిగింది. కాని

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ప్రద్యుమ్నుడికి సాళ్వుని ఎలా పరిమార్చాలో తెలియలేదు.

శ్రీకృష్ణుడు యింకా ఇంద్రప్రస్థంలోనే పాండవులతో వుంటున్నాడు. కాని హఠాత్తుగా దుశ్శకునాలు కనబడటంతో ద్వారకలో ఏదో అనర్థం జరుగుతున్నదని పాండవుల వద్ద సెలవు గైకొని ద్వారకకు బయలుదేరాడు. నగరాన్ని సమీపించడంతోనే రణభూమిలో శత్రుసైన్యంతో పోరాడుతున్న తన కుమారులను, సౌభగ విమానంపై సాళ్వుని చూసి తక్షణం తన రథాన్ని ఆ విమానం మీదికి నడపమని సారథికి చెప్పాడు. ఇలా వస్తున్న శ్రీకృష్ణుని చూసి యాదవులు ఆనందించారు. అప్పుడు సాళ్వుడు భయంకరమైన శక్తిని కృష్ణుడిపై ప్రయోగించాడు. దాన్ని శ్రీహరి మార్గమధ్యంలోనే ఖండించి వేశాడు. ఇద్దరికీ భయంకర యుద్ధం జరిగింది. సాళ్వుడు తన విమానంతో ఆకాశానికి ఎగసి తీక్ష్ణ బాణాలతో శ్రీహరి ఎడమభుజాన్ని కొట్టాడు. ఆ దెబ్బకు కృష్ణుడు మూర్ఛపోయాడు. ఆతడి చేతిలోని ధనుస్సు జారిపోయింది. కానీ కొంత సేపట్లోనే తేరుకున్నాడు. అప్పుడు సాళ్వుడు 'కృష్ణా! నువ్వు నా మిత్రుడైన శిశుపాలుడు వరించిన కన్యను అపహరించావు. అంతే కాకుండా రాజసూయ యాగంలో ఏమరుపాటుతో వున్న ఆతణ్ణి చంపావు. ఇప్పుడు పిరికితనంతో పారిపోక నా ముందు నిలబడి యుద్ధం చేశావంటే నిన్ను చంపి నా కసి తీర్చుకుంటాను' అన్నాడు.

అందుకు శ్రీకృష్ణుడు చిరునవ్వు నవ్వి 'వట్టిగా ఎందుకు వాగుతావు? నీకు మృత్యువు ఆసన్నమైందని తెలుసుకో' అంటూ కోపంతో తన గదను తీసుకుని ఒక దెబ్బ వేశాడు. ఆ దెబ్బతో సాళ్వుడు మూర్ఛపోయాడు. ముక్కునుండి, నోటినుండి రక్తం ప్రవహించసాగింది కొంతసేపటికి తెలివొంది ఆతడు తన విమానంతో అదృశ్యమైపోయాడు.

ఆ సమయంలో ఒకడు ఆర్తుడై ఆకాశంనుండి క్రిందికి దిగి శ్రీకృష్ణుడికి నమస్కరిస్తూ 'మీ తండ్రియైన వసుదేవుని సాళ్వుడు పట్టి తెచ్చాడు' అన్నాడు. అది విని కృష్ణుడు ఆశ్చర్యపోయాడు. 'అత్యంత పరాక్రమశాలియైన నా అన్న బలరాముని ఎదిరించి యీ సాళ్వుడు నా తండ్రిని ఎలా తీసుకు వెళ్ళగలిగాడు' అని ఆలోచిస్తూ వుండగానే సాళ్వుడు తన మాయతో వసుదేవుని లాంటి రూపాన్ని కల్పించి, బంధించి తెచ్చి 'కృష్ణా! ఇదిగో నీ తండ్రి, నీ కళ్ళముందే చంపుతాను. రక్షించే శక్తి నీకుంటే రక్షించుకో' అంటూ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కత్తిదూసి ఆతని తలను ఖండించి, ఆ మాయా మస్తకాన్ని తీసుకుని ఆకాశాని కెగసి విమానంలో కూర్చుని మాయ మయ్యాడు. కృష్ణుడు క్షణకాలం శోకవశుడయ్యాడు. వెంటనే యివన్నీ సాళ్వుడు పన్నిన మాయలని గ్రహించి యిక ఆలస్యం చెయ్యక ఆతణ్ణి పరిమార్చ తీర్మానించి తన గదను సౌభగ విమానాన్ని తుత్తినియలు చేసి సముద్ర మధ్యంలో పడేటట్లు చేశాడు. తన చక్రాయుధంతో ఆతడి తలను ఖండించి వేశాడు.

అప్పుడు దంతవక్త్రుడనే సాళ్వుని మిత్రుడు ప్రచండ కోపంతో తన గదను తీసుకుని శ్రీకృష్ణుడి మీదికి వచ్చాడు. శ్రీకృష్ణుడు విజృంభించి తన గదతో ఆతడి రొమ్ముపై గట్టిగా కొట్టాడు. ఆ దెబ్బకు అక్కడికక్కడే వాడు మరణించాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కుచేలోపాఖ్యానం

శ్రీకృష్ణుడికి కుచేలు డనే బ్రాహ్మణ మిత్రుడున్నాడు. ఆతడు మానధనుడు, శాంతుడు, ధర్మవత్సలుడు, ఉత్తముడు. తన్ను దారిద్ర్యం ఎంతో పీడిస్తున్నా దైన్య భావంతో యితరులను యాచించడు. అయాచితంగా లభించిన దానితో తృప్తిపడతాడు. దారా పుత్రులున్న పెద్దకుటుంబాన్ని ఎలాగో పోషిస్తూ వస్తున్నాడు. ఆయన భార్య పతివ్రతా తిలకం. తన బిడ్డలు పెదవులు తడుపుకుంటూ ఆకలితో మలమల మాడుతూ పట్టెడన్నం పెట్టమని అడుగుతున్నా, వారి మాటలు చెవులకు కఠోరంగా వున్నా ఓర్చుకుంటూ వుండేది. ఒకనాడు ఆమె భర్తతో 'నాథా! ఈ దారిద్ర్యం తొలగడానికి మీరు ఏ ఉపాయం ఆలోచించకున్నారు కదా! మీ చిన్ననాటి మిత్రుడు శ్రీకృష్ణుని మరచారా? మీ రిద్దరూ ఒకే గురువు వద్ద చదువుకున్నారు కదా! ఆయన వద్దకు వెళ్ళి ప్రార్థించి మనల్ని యీ దారిద్ర్య బాధ నుండి తొలగించ మనండి. శ్రీకృష్ణుడు వరదుడు. సాధుభక్తజన వత్సలుడు. దయాసముద్రుడు. ఆయన్ను అర్థిస్తే లెక్కలేనన్ని సంపదలు లభిస్తాయి' అంది.

కుచేలుడు ఆలోచించాడు. తన్ను పెళ్ళి చేసుకున్న రోజు నుండి తన భార్య ఒక్కరోజైనా మంచి భోజనం చేసి ఎరుగదు. మంచి గుడ్డ కట్టలేదు. బిడ్డల విషయం చెప్పాల్సిన పనేలేదు. శ్రీకృష్ణుణ్ణి దర్శించటం ఎంత మంచి పని! తన జన్మ తరించిపోతుందని తలంచి మురిసిపోయాడు. భార్యతో 'నువ్వు చెప్పినట్లు నా ప్రియమిత్రుడైన శ్రీకృష్ణుని పాదపద్మాలను సేవించడానికి వెళ్ళడం పరమ శుభకార్యం. కానీ వట్టి చేతులతో ఎలా వెళ్ళమంటావు?' అన్నాడు. అప్పుడామె వెళ్ళి నాలుగు పిడికెళ్ళ అటుకులు సంపాదించి ఆతడి చిరిగిన వస్త్రం కొంగులోపోసి మూటకట్టింది. కుచేలుడు ద్వారకకు బయలుదేరాడు.

నగరంలో ప్రవేశించి ద్వారక ఎంతో అందంగా వుందని మురిసిపోతూ తిన్నగా శ్రీకృష్ణుని అంతఃపురానికే వెళ్ళాడు. అతడు వచ్చినప్పుడు శ్రీకృష్ణుడు మృదువైన హంసతూలికా తల్పంపై రుక్మిణీదేవితో కూడా వినోద సంభాషణలలో మునిగి వున్నాడు.

శ్రీకృష్ణుడు దూరం నుండే తన చిన్ననాటి మిత్రుడైన కుచేలుని చూశాడు. ఆతడి శరీరం లేమివల్ల కృశించి పోయింది. చిరిగిన గుడ్డలు కట్టుకుని, ఉత్తరీయం ధరించి ఎంతో తృష్ణాతురుడుగా కనిపిస్తున్నాడు. శ్రీకృష్ణుడు తత్తరపాటుతో లేచి ఎదురేగి కుచేలుని కౌగిలించుకుని ఎంతో స్నేహాన్ని, ప్రీతిని వ్యక్తంచేస్తూ తీసుకువచ్చి తన హంసతూలికాతల్పం మీద కూర్చుండ చేశాడు. స్నేహితు లిద్దరూ చాలా కాలానికి కలుసుకోవడంతో తమ బాల్యపు రోజులు జ్ఞాపకానికి వచ్చాయి. ఇద్దరి కళ్ళూ చెమ్మగిల్లాయి. శ్రీకృష్ణుడు బంగారు కలశంతో నీరు తెచ్చి కుచేలుడి పాదాలు కడిగి, ఆ జలాన్ని తన శిరస్సుపై చల్లుకున్నాడు. రుక్మిణీదేవి చామరాలు వీచింది. అలాంటి పేద బ్రాహ్మణున్ని ఇలా రాజ మర్యాదలతో సేవించడం చూసిన అంతఃపురవాసులు ఆశ్చర్యపోయారు. కృష్ణ సుధాము లిద్దరూ ఒకరిప్రక్కనొకరు మిక్కిలి చనువుతో కూర్చుని బాల్యపు కబుర్లు చెప్పుకోసాగారు.

తన స్నేహితుని పరిస్థితి శ్రీకృష్ణుడికి చక్కగా తెలుసు. ఆత డెందుకు వచ్చిందీ కూడా తెలుసు. శ్రీకృష్ణుడు తనలో యిలా అనుకున్నాడు: 'సుధాముడు ఐశ్వర్యం కోసం నన్నెప్పుడూ పూజించలేదు. ఇప్పుడూ తన భార్య మనస్సు నొప్పించకూడదనే నన్ను చూడడానికి వచ్చాడు. కనీ వినీ ఎరుగనంత ఐశ్వర్యాన్ని ఆతడికి ప్రసాదిస్తాను.'

'మిత్రమా! నా కోసం ఏం తీసుకొచ్చావు?' అంటూ అడిగాడు కృష్ణుడు.

సుధాముడు తాను తెచ్చిన అటుకులను యివ్వడానికి సిగ్గుపడి తల దించుకున్నాడు. అప్పుడు శ్రీకృష్ణుడు 'మిత్రమా! నువ్వు తెచ్చిన పదార్థం లేశమైనదైనా పది వేలుగా తలుస్తాను. నీచవర్తనుడై నాపట్ల భక్తి లేనివాడు మేరువంతటి పదార్థ మొసగినా నాకు సమ్మతం కాదు. పత్రమైనా, పుష్పమైనా, ఫలమైనా, చివరికి జలమైనా సరే నా యందు భక్తితో సమర్పిస్తే, దాన్ని రుచిరాన్నంగా భావించి నేను భుజిస్తాను.' అంటూ కుచేలుడు తన జీర్ణవస్త్రం కొంగున మూటకట్టి తెచ్చిన అటుకులను చూసి, 'ఇదేమిటి?' అంటూ ఆ మూట విప్పి 'ఆహా! అటుకులంటే నాకు ఎంతో యిష్టం' అంటూ పిడికెడు అటుకులు తీసుకుని నోట్లో వేసుకున్నాడు. ఇలా పిడికెడు అటుకులు తిని మరో పిడికెడు అటుకులు తీసుకుని తినబోయేటప్పుడు రుక్మిణి ఆయన చెయ్యి పట్టుకుని వారించింది. అలా ఎందుకు చేసిందంటే

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

- అందుకు తగిన కారణ ముంది. శ్రీకృష్ణుడు తాను తిన్న మొదటి పిడికెడు అటుకులతోనే కుచేలుడికి ప్రపంచంలోని సకల భోగభాగ్యాలు సిద్ధించాయి. ఆతడు యింకొక పిడికెడు తిన్నాడంటే యిక రుక్మిణీదేవి స్వయంగా పరిచర్యలు చేయ డానికి ఆ భక్తుని యింటికి వెళ్ళాల్సిందే! అందువల్లనే రుక్మిణీదేవి శ్రీకృష్ణుణ్ణి వారించింది.

సుధాముడు శ్రీకృష్ణుని ఆతిథ్యంలో పరమానంద భరితు డయ్యాడు. ఆ రాత్రి అక్కడే గడిపి మరునాడు ఉదయం తన యింటికి బయలుదేరాడు. కృష్ణుడు కొంత దూరం కుచేలుడితో పాటు వచ్చి, వీడ్కో లిచ్చాడు.

తనకు ఐశ్వర్యం ప్రసాదించమని కుచేలుడు శ్రీకృష్ణుని ప్రార్థించలేదు. కానీ అలాంటి కోరికతో వెళ్ళినందుకు చాలా బాధపడ్డాడు కుచేలుడు. ఛీ! కేవలం ఐశ్వర్యం కోసం కృష్ణుని దగ్గరకు వెళ్ళడమా? ఇలా తనలో తాను అనుకున్నాడు.

'ఎలాగైతేనేం శ్రీకృష్ణుడు నా కిచ్చిన అతిథి మర్యాదలను నేను జన్మలో మరిచిపోలేను. నిరుపేదనైన నన్ను ఎంతో ప్రేమతో ఆలింగనం చేసుకుని రాజమర్యాదలు చేశాడు. అహేతు కృపాసింధువు నా కృష్ణుడు' అని శ్రీకృష్ణుని కీర్తిస్తూ తన యిల్లు చేరుకున్నాడు. ఆతడి కక్కడ తన జీవితంలోనే అత్యంత గొప్ప ఆశ్చర్యం వేసింది. అక్కడ పూర్వం వున్న జీర్ణకుటీరానికి బదులు పెద్ద భవనం కానవచ్చింది. దారి తప్పానేమో ననుకుంటూ వుండగానే దేవ వనితలలాంటి యువతులు వచ్చి 'లోపలికి దయచేయండి' అంటూ నృత్య గీత వాద్యాలతో వారాయనను అంతఃపురానికి తీసుకెళ్ళారు. అక్కడ ఆతడి భార్య తన భర్త రాకకు ఆనందపరవశయై పాదాలకు మ్రొక్కింది. ఆమె లక్ష్మీదేవిలా శోభిల్లుతోంది. ఆతడి ఆనందానికి మేర లేకపోయింది.

కుచేలుడికి యింతటి ఐశ్వర్యం లభించినా, విషయ భోగా

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

లలో ఆసక్తి కలుగలేదు. తాను శ్రీకృష్ణుడితోపాటు ఆనందంగా గడిపిన సమయాన్నే మాటిమాటికి తలుచు కుంటూ శ్రీకృష్ణుని అపారకృపకు మురిసిపోయి ఆయన పవిత్ర చరణాలను సదా ధ్యానించసాగాడు.

ధన్య జీవులైన ఆ దంపతు లిద్దరూ శ్రీకృష్ణుని మీదే సదా సర్వావస్థలందు మనస్సు నిలిపి, ఆయన్నే కొలుస్తూ, రాగాది భోగ విరహితులై భగవంతుని సేవలు చేస్తూ కాలం వెళ్ళబుచ్చారు. వారి పిల్లలు కూడా వారినే అనుసరిస్తూ దినదిన ప్రవర్ధమాను లయ్యారు.

శ్రీకృష్ణుడు శ్రుతిదేవునీ బహుళాశ్వునీ కలుసుకోవటం

విఖ్యాతమైన విదేహ దేశానికి మిథిలా నగరం రాజధాని. ఆ నగరంలో శ్రుతిదేవుడనే విప్రు డుంటున్నాడు. ఆతడు శ్రీహరి భక్తుడు. అయాచకంగా లభించే తృణాన్నైనా మేరు సమానంగా భావించి తృప్తిపడుతూ తన గృహస్థ ధర్మాన్ని నెరవేర్చుతున్నాడు. ఆ నగరానికి రాజు బహుళాశ్వుడు. ఆతడు కూడా శ్రీహరి భక్తుడే. సద్గుణో పేతుడు. శ్రీహరికి వీరిద్దరి మీద ఎక్కువ ప్రేమ. ఒకనాడు శ్రీహరి తన భక్తులిద్దరికీ దర్శన మిచ్చి ఆనందింప చెయ్యాలనే సంకల్పంతో బలరామునితోపాటు మిథిలకు బయలుదేరాడు. రథారూఢులై వెళుతున్న వారి వెంబడి నారద, వామదేవ, బృహస్పతి, మైత్రేయాది మహర్షులు కూడా బయలుదేరారు. దారిలో చాలా దేశాలు దాటారు. ఆ యా దేశవాసులు శ్రీకృష్ణుని దర్శించుకోవడానికి తండోపతండాలుగా గుమిగూడారు. కృష్ణుడు ప్రజల నందరిని పరామర్శించుకుంటూ, చిరునగవు



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మోముతో యోగక్షేమాలు విచారిస్తూ కొన్ని రోజుల్లో మిథిలా నగరం చేరాడు. బహుళాశ్వుడు కృష్ణుని రాకను విని పరమానందంతో, అనేక కానుకలు తీసుకుని శ్రుతదేవుడితోపాటు ఎదురు వెళ్ళాడు. లీలామానుష విగ్రహుడైన శ్రీకృష్ణునికీ, బలరామునికీ, మునులకూ పాదాభివందనాలు చేశారు. బహుళాశ్వుడు చేతులు మోడ్చి 'స్వామీ! నీవూ, యీ మహర్షులూ నా గృహాన్ని పావనంచేసి మా పూజలు ప్రీతితో స్వీకరించాలని యీ దీనుని ప్రార్థన' అన్నాడు. అప్పుడు శ్రుతిదేవుడు కూడా అలాగే శ్రీహరిని ప్రార్థించాడు. శ్రీకృష్ణుడు ఇద్దరి ప్రార్థనలనూ ఆలకించాడు. తాను రెండు రూపాలు ధరించి ఒండొరులకు తెలియకుండా ఆ యిద్దరి గృహాలకు ఒకే సమయంలో మునిగణంతోపాటు వెళ్ళాడు. శ్రీకృష్ణుడు రాజభవనానికి రాగానే ఆయనకు రాజు బహుళాశ్వుడు అర్ఘ్యపాద్యాలు సమర్పించాడు. తరువాత నానావిధ సుగంధాలతో ఆయనను అర్చించాడు. కృష్ణుని పాదాలు భక్తిప్రపత్తులతో తన ఒడిలో వుంచుకుని ఒత్తసాగాడు.

ఆ తరువాత 'ప్రభూ! మీ రాక నాకెంతో ఆనందం కలిగించింది. నువ్వు ఒకసారి 'అనంతుడు, శ్రీలక్ష్మి నా కుమారుడైన బ్రహ్మ-వీరికంటే నా భక్తులే నాకు అత్యంత ప్రియులు'అన్నావు. దీన్ని యిప్పుడు ఋజువు పరిచావు. నువ్వు కొన్నాళ్లు మాతో ఉండి మమ్ము పునీతులను గావించు' అని కోరాడు.

రాజు భక్తికి పులకరించిన కృష్ణుడు, అతడి కోరిక మేరకు కొన్ని రోజులు అక్కడే గడిపాడు.

అదే సమయంలో కృష్ణుడు బీదబ్రాహ్మణు డైన శ్రుతదేవుడి ఇంటిలోను ఉండసాగాడు. కృష్ణుడు తన అతిథి కావటం అతడి కెంతో ఆనందాన్నిచ్చింది. పేదవాడైనందు వల్ల దర్బా



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సన్మానాన్ని మాత్రమే అమర్చగలిగాడు. తులసి దళాలతో కృష్ణుణ్ణి పూజించాడు. కృష్ణుని పాదాలచెంత కూర్చుని, ఆయన కాళ్ళను తన హృదయానికి హత్తుకున్నాడు. భక్తితో పోటీ లుపడుతున్న రాజు, బీదబ్రాహ్మణుల పరిచర్యలలో కృష్ణుడికి ఎలాంటి భేదం కనిపించలేదు.

ఇద్దరి ఇళ్ళలో ఒకేమారు ఉండటంలో కృష్ణుడు తన భక్తులకు భక్తుడనీ, తనకు ధనిక, బీద తారతమ్యం లేదని చాటాడు. ఆయన గణించేది హృదయ నైర్మల్యం, పవిత్రభక్తిని మాత్రమే. కొన్ని రోజులు ఆనందంగా వారితో గడిపి కృష్ణుడు ద్వారకకు వెళ్ళిపోయాడు.

అర్జునుడు - బ్రాహ్మణుడు

ఒకప్పుడు ద్వారకలో దురదృష్ట జాతకుడైన బ్రాహ్మణుడొకడుండేవాడు. ఆతడి సంతానం పుట్టగానే చనిపోవటం జరిగేది. తన దురదృష్టానికి అతడు రాజును నిందించేవాడు. చనిపోయిన పిల్లవాడిని రాజప్రాసాదం ముందు పెట్టి యిలా అరిచేవాడు. 'నా పుత్రుడు యీ క్షత్రియులు పుణ్యమూర్తులను దండించటం వల్లనే చనిపోయాడు. బీదరికం, దురదృష్టాలు ఇలాంటి రాజులవల్లనే ప్రజలు అనుభవిస్తున్నారు.' ఇలా చాలాసేపు శోకించి అతడు యింటికి వెళ్ళిపోయేవాడు.

(1) రెండవ సంతానం జన్మించగానే ఆ బిడ్డ కూడా అదే విధంగా మరణించాడు. మళ్ళీ ఆ బ్రాహ్మణుడు రాజును నిందించసాగాడు. ఇదేవిధంగా తొమ్మిదిమార్లు జరిగింది. తొమ్మిదిమంది బిడ్డలు పుట్టటం, పుట్టగానే మరణించటం సంభవించింది.

తొమ్మిదవ బిడ్డ చనిపోయిన సందర్భంగా బ్రాహ్మణుడు రాజును నిందించేటప్పుడు అర్జునుడు కృష్ణదర్శనార్థం ద్వారకకు వచ్చివున్నాడు. బ్రాహ్మణుడి నిందావాక్యాలను విని అర్జునుడు సభాసదుల నుంచి అసలు సంగతి తెలుసు కున్నాడు. బ్రాహ్మణుడి శోకగాథ అర్జునుణ్ణి కదిలించి వేసింది. బ్రాహ్మణుని సముదాయించడానికి అతడు సభా భవనం నుండి బైటికి వచ్చాడు.



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అర్జునుడు బ్రాహ్మణునితో యిలా అన్నాడు: 'ఓ బ్రాహ్మణా! నువ్వన్నట్లు ప్రజాదుఃఖానికి రాజే బాధ్యుడు. తన ప్రజను రక్షించటం రాజు కర్తవ్యం. అలా కానప్పుడు రాజు క్షత్రియుడే కాడు. హా! ఈ ప్రాంతంలోని క్షత్రియు లనబడే వాళ్ళందరూ యజ్ఞవాటికలో సమావేశమైన బ్రాహ్మ ణులలా కనబడుతున్నారు. కాని నీ తదుపరి బిడ్డను నేను

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

రక్షిస్తాను. నా యీ వాగ్దానాన్ని చెల్లించకపోతే నేను అగ్ని ప్రవేశం చేసి పాపప్రక్షాళనం చేసుకుంటాను.'

దానికి బ్రాహ్మణుడు యిలా అన్నాడు. 'ఇది ద్వారక. ఇక్కడ శ్రీకృష్ణుడు, బలరాముడు ప్రద్యుమ్నుడు మొదలైన మహానీయులున్నారు. వీళ్ళందరూ నా కెలాంటి సహాయం చెయ్యలేకపోయారు. నువ్వు యువకుడిలా ఉన్నావు. నీ మాటలను నన్నెలా నమ్మమంటావు?'

మరుక్షణమే అర్జునుడు 'ఓ విప్రా! నువ్వు చెప్పింది యథార్థమే. నేను కృష్ణుడికి బలరాముడికి దీటురాను. కాని నేను అర్జునుణ్ణి - పాండవ మధ్యముడిని. ప్రఖ్యాతిగాంచిన గాండీవ మనే విల్లు నా వద్ద వున్నది. నా శక్తితో ఓ మారు పరమేశ్వరుణ్ణే మెప్పించాను. కాబట్టి నీకు త్వరతో పుట్టబోయే కుమారుడిని రక్షించగల ననుకుంటాను' అన్నాడు.

కొంత సంభాషణానంతరం ఆవిప్రుడు కాస్త ఊరట పడ్డాడు. గాండీవి మాటలలో నమ్మకముంచి ఇంటి ముఖం పట్టాడు. పుత్రోదయ సమయం ఆసన్నమవగానే, ఆ బ్రాహ్మణుడు అర్జునుడి వద్దకు పరిగెత్తుకొచ్చి, తన కుమారుని రక్షించమని వేడుకొన్నాడు.

పరమేశ్వరుని అర్చించి, గాండీవం ధరించి అర్జునుడు ఆ విప్రుడి యింటికి వెళ్ళాడు. ప్రసవగది చూట్టూ బాణాలతో ఒక పంజరాన్ని అమర్చాడు.

కొన్ని క్షణాల తర్వాత ఒక శిశువు జన్మించింది. కాస్సేపు అది రోదించింది. అప్పుడొక అద్భుతం జరిగింది. ఆశిశువు అమాంతం ఆకాశంకేసి ఎగిరి, మాయమై పోయింది. ఆ విప్రుడి కోపానికి అవధులు లేకపోయింది. అర్జునుని నానా దుర్భాషలాడి యిలా అన్నాడు: 'నీ వంటి పిరికివాడి మాటలలో నమ్మకం వుంచటం నా తప్పు. బలరాముడు, కృష్ణుడు చెయ్యలేనిది యీ అర్జునుడు ఎలా సాధించగలడనుకున్నాను?'

కాని అర్జునుడు అంత తేలికగా తీసుకోలేదు. యోగంలో అతడు సిద్ధహస్తుడు. తనయొక్క యోగశక్తితో యముని నివాసమైన సంయమని చేరాడు. అక్కడా శిశువు జాడ లేదు. తరువాత ద్వారకకు తిరిగివచ్చి అన్ని ప్రదేశాలు వెదికాడు. అతడు నిరుత్సాహపడ్డాడు. ఆ శిశువును ప్రాణాలతో కొనిరాలేనని అప్పుడు నిశ్చయంగా తెలుసుకున్నాడు. తన

మాటప్రకారం అగ్నిప్రవేశం చేసి ప్రాణత్యాగం చెయ్యడానికి అగ్ని రగిలించాడు.

అప్పుడు కృష్ణుడు అక్కడికొచ్చి రహస్యంగా ఇలా చెప్పాడు, "విచారించకు, అర్జునా. నిన్ను నిందించుకో వద్దు. ఆ బ్రాహ్మణుడి తప్పిపోయిన పిల్లల నందరినీ చూపిస్తాను. నన్నింతకాలం దూషిస్తున్న యీ బ్రాహ్మణుడు మనల్ని పొగడటం చూస్తావు." కృష్ణుడు అర్జునుని తన దివ్యరథం మీద ఆసీనుని చేసి పడమటి దిశకేసి పయనమయ్యాడు. వాళ్ళు సప్తసముద్రాలను, సప్తద్వీపాలను దాటారు. చాలా దూరం వెళ్ళాక వాళ్ళు ఒక అంధకార ప్రాంతం చేరారు. గుర్రాల కళ్లు కూడా ఆ అంధకారానికి మూసుకుపోయాయి. రథాన్ని నడపలేకపోయారు. ఇది చూసి కృష్ణుడు తన సుదర్శనాన్ని ప్రయోగించాడు. సుదర్శనం సూర్యునిలా తేజస్సు వెలువరించగా గుర్రాలు ముందుకు కదిలాయి. సుదర్శన చక్రం తేజస్సుకు అర్జునుడు కళ్లు మూసుకున్నాడు. మళ్ళీ అతడు కళ్ళు తెరవగానే, రథం అలలక్రిందుగా నీటిమీద కదులుతోంది. అలా చాలా దూరం ప్రయాణించాక వారొక సముద్రంలోని నగరాన్ని చేరుకున్నారు. అది మహాకల్పపురము. అందులో ఒక పెద్ద రాజభవనం వుంది. కృష్ణుడు, అర్జునుడు ఆ భవనంలో ప్రవేశించారు. అక్కడ కృష్ణుడు అర్జునుడి కొక మహాసర్పాన్ని చూపించాడు. వెయ్యి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పడగల మహాసర్పమైన ఆదిశేషు డది. దాని తలలమీద లెక్క లేనన్ని మణి మాణిక్యాలు పొదగబడి వున్నాయి. ప్రతి మణి సూర్యునిలా వెలిగిపోతోంది.

అర్జునుడు యిదంతా ఆశ్చర్యంగా చూస్తున్నాడు. ఆదిశే షుని మీద, మెత్తని పడకమీదలా శ్రీమహావిష్ణువు శయనించి వున్నాడు. ఆయన దేహమంతా కాంతిమయంగా వుంది. నీలమేఘశ్యాముడైన ఆయన పసుపురంగు పట్టు వస్త్రాలు ధరించి ఉన్నాడు. ప్రశాంతవదనుడై, చారడేసి కళ్ళు గలిగి ఉన్నాడు. కృష్ణుడు మహావిష్ణువుకు సగౌరవంగా నమస్కరిం చాడు. అర్జునుడు వెంటనే ఆయనకు సాష్టాంగపడ్డాడు.

ఈ ఇద్దరు చేతులు జోడించి మహావిష్ణువు ముందు నిల బడ్డారు. మందస్మితంగా ఆయన వాళ్ళతో యిలా అన్నాడు: 'కృష్ణార్జునులారా! మీ రిద్దరూ నా అంశలే. దుష్ట శిక్షణ శిష్ట రక్షణార్థమే మీ రిద్దరూ భూమిమీద జన్మించారు. మిమ్మల్ని ఇక్కడికి రప్పించడానికి నేనీ మాయను పన్నాను. ఆ బ్రాహ్మణుని పిల్లలను తీసుకొని వెళ్ళండి.'

ఈ మాటలతో వా రిద్దరూ అమితానందం పొంది పదేపదే మహావిష్ణువుకు నమస్కరించారు. మహావిష్ణువు ఆ విప్రుని పిల్లలను ఇప్పించాడు. ఆ పిల్లలతో వాళ్ళు తిరిగి ద్వారకకు వచ్చేశారు. తన పిల్లలను తిరిగి పొందినందుకు ఆ బ్రాహ్మణుడు అమితానందం పొందాడు.

తన శక్తి, తన గాండీవం, అమ్ముల సామర్థ్యం అంతా శ్రీకృష్ణుడి చలువే అని, ఆయన లేకుండా తను నిమిత్త మాత్రుడేననీ అర్జునుడు గ్రహించ గలిగాడు.

మునివరులు యాదవులను శపించటం

దుష్టశిక్షణ, శిష్టరక్షణకోసం అవతరించిన శ్రీకృష్ణుడు లోకకంటకులుగా తయారైన కంసాది రాజులను మట్టుపెట్ట డంతో తను వచ్చిన పని పూర్తయినట్లుగా భావించాడు. శ్రీహరే కదా కృష్ణుడుగా అవతరించాడు. తను అవతరించే సమయంలో శ్రీహరి దేవత లందరినీ తన సహాయార్థం యాదవకులంతో జన్మించమని చెప్పాడు. ఇప్పుడు వాళ్ళు కూడా మళ్ళీ దేవలోకానికి తిరిగి వెళ్ళాల్సిన సమయం ఆసన్నమైంది. యాదవులుగా జన్మించిన ఆ దేవతలందరూ శ్రీహరి ప్రీతిపాత్రులు కాబట్టి వారి నెవరూ జయించడం సాధ్యంకాదు.

అప్పుడు శ్రీకృష్ణుడు యిలా అనుకున్నాడు: 'నేను భూలోకం నుండి నిష్క్రమించిన వెంటనే ద్వాపరయుగం సమాప్తమై కలియుగం ప్రారంభమౌతుంది. కలియుగంలో యాదవులు తమ విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయి అధర్మానికి పాల్పడతారు. అందువల్ల నేను వైకుంఠానికి వెళ్ళిపోవడానికి ముందే యాదవులందరూ చనిపోవాలి. నేను వారి మధ్య అంతఃకలహాలు సృష్టించి వారు అంతమయ్యేలా చూస్తాను.'

ఈ పనికి బ్రాహ్మణుల శాపమే సరైనదని నిర్ణయించి శ్రీకృష్ణుడు ఒక యాగాన్ని తలపెట్టి అనేకమంది ముసు లను ఆహ్వానించాడు.

బలరామకృష్ణులు మునుల నందరినీ సముచితంగా గౌర వించారు. అలా వచ్చిన మహర్షులలో విశ్వామిత్ర, దుర్వాస, భృగు, అంగిరిస, కశ్యప, వామదేవ, వాలఖిల్య, వశిష్ఠాదులు చెప్పుకోదగ్గవారు.

ఒకరోజు కొంతమంది యాదవులు మదాంధులై, ఆ మహ ర్షులను హేళన చేయాలని కృష్ణుని కుమారుడైన సాంబుడికి గర్భవతి వేషం వేసి తీసుకువచ్చారు. వారు వంచనతో మునులకు సాష్టాంగ నమస్కారాలు చేస్తూ 'మహర్షులారా! ఈమెకు ఏ బిడ్డ పుడుతుందో చెప్పండి' అన్నాడు. మహ ర్షులు త్రికాలదర్శులు కదా! యాదవులు మదించి తమని అపహాస్యపరుస్తున్నారని గ్రహించి వారు కోపోద్రిక్తులై 'ఆడబిడ్డా పుట్టదు, మగబిడ్డా పుట్టదు. యాదవ కులాన్ని సర్వనాశ నంచేసే ముసలం వెంటనే పుడుతుంది' అని శపించారు. ఋషుల శాపానికి భయకంపితులై వారు సాంబుడి చీర విప్పేసరికి అందుండి ఒక ముసలం బైట పడింది. వారంతా ఆశ్చర్యంతో దాన్ని తీసుకుని రాజు దగ్గరికి వెళ్ళి జరిగిన విషయం పూసగ్రుచ్చినట్లు తెలిపారు.

ఉగ్రసేనుడు కొంత సేపాలోచించి, 'మీరు ముసలాన్ని బాగా చూర్ణంచేసి, ఆ చూర్ణాన్ని సముద్రంలో కలిపేయండి' అన్నాడు. వాళ్ళు అలాగే ఆ ముసలాన్ని చూర్ణం చేశారు. కాని దాని చివరలో వున్న లోహఖండం మాత్రం చూర్ణం కాలేదు. వాళ్ళు దాన్ని కూడా సముద్రంలో పారేశారు. ఆ లోహఖండాన్ని ఒక చేప మ్రింగింది. ఒక జాలరి ఆ చేపను వలవేసి పట్టుకుని, దాని కడుపులో వున్న లోహఖండాన్ని తన బాణం చివర ముల్లుగ చేశాడు. ఆ చూర్ణం సము

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ద్రపుటలలవల్ల గట్టుకుచేరి ఎరకగ్రాసమనే దృఢమైన గడ్డిగా పెరిగింది.

బ్రహ్మాది దేవతల రాక

ఒకనాడు దేవతలతో సహా బ్రహ్మదేవుడు శ్రీకృష్ణుడి దర్శనార్థం ద్వారకకు వచ్చాడు. తన బంధువులతో సహాసామాన్య మానవుడిగా వుంటున్న శ్రీకృష్ణుణ్ణి చూసి దేవతలు ముగ్ధులయ్యారు. ఆతడి రూపలావణ్యాలకు మురిసిపోతూ, పూలమాలల నర్పించి భక్తితో పూజించారు. బ్రహ్మదేవుడు శ్రీకృష్ణుని అనేక విధాల స్తుతించి, 'ఓ సర్వేశ్వరా! నీవు దుష్టశిక్షణం గావించి భూభారం తగ్గించడానికి అవతరించావు. ఇప్పుడు ఆ పని నెరవేర్చి ధర్మాన్ని స్థాపించావు. ఇక రాబోయే కలియుగంలో జనులు నీ గుణకథనాలను భక్తితో శ్రవణం చేసినంత మాత్రాన మోక్షప్రాప్తి పొందగలరు. నిన్ను సదా సర్వకాలం స్మరించేవారి కష్టాలు నివారింపబడి శ్రీమంతులవుతారు. నువ్వు భూలోకంలో అవతరించి నూటయిరవై ఐదు సంవత్సరాలు గడిచింది. వచ్చిన పని పూర్తి అయింది కాబట్టి నువ్వు మానవదేహాన్ని త్యజించి మళ్ళీ వైకుంఠానికి తిరిగి రావాలని మా భక్తిపూర్వక ప్రార్థన' అని విన్నవించుకున్నాడు. అప్పుడు కృష్ణుడు 'ఈ విషయంగా నేనో నిర్ణయానికి వచ్చాను. యాదవుల వినాశనం జరిగిన వెంటనే నేను వైకుంఠానికి వస్తాను' అని చెప్పి వారిని పంపించి వేశాడు.

యాదవుల వినాశనం

ఈ సంఘటన జరిగాక ద్వారకలో దుర్నిమిత్తాలు కనిపించసాగాయి. ప్రజలు భయభ్రాంతులై శ్రీకృష్ణుని ఆశ్రయించారు. అప్పుడు కృష్ణుడు 'ఈ దుశ్శకునాలను చూస్తే మన మిక్కడ ఒక్క క్షణం కూడా వుండకూడదు. వెంటనే మనం సరస్వతీ నది ప్రవహిస్తున్న ప్రభాసతీర్థానికి వెళ్ళిపోదాం. ఆ పుణ్యనదిలో స్నానంచేసి పవిత్రులమై మనం దేవతలకు ఆహుతుల నివ్వవచ్చు' అన్నాడు.

వారంతా కృష్ణుని సలహాను పాటించి తమ వస్తు వాహనాదులతో ద్వారకను విడిచి ప్రభాసతీర్థానికి బయలుదేరారు. ఆ నదిలో స్నానాలుచేసి, భక్తితో దేవతలకు ఆహుతుల నర్పించారు.

కానీ దురదృష్టవశాత్తు ఒకరాత్రి హఠాత్తుగా ఒక దుర్ఘటన జరిగిపోయింది. యాదవు లందరూ ఆ రాత్రి మైరేయమనే మధ్యపానం సేవించారు. మితిమీరి మధ్యపానం సేవించినందువల్ల వారికి తమ ఇంద్రియాలపై, మాటలపై అదుపు తప్పింది. మధ్యపాన మత్తతతో అసభ్యంగా ప్రవర్తిస్తూ, మాట్లాడుతూ చివరికి ఒకరి నొకరు తిట్టుకుంటూ క్రమంగా దెబ్బలాటకు దిగారు. కోపోద్రిక్తులైన వారు ఒకరి నొకరు చంపాలనే ఆత్రుతతో చేతికి దొరికిన ఆయుధాల నన్నిటిని ఎడాపెడా ప్రయోగించసాగారు. సముద్రతీరంలో విడిది చేసివున్న వాళ్ళు తమ గుడారాల నుండి బైటికొచ్చి బట్టబయలులో యుద్ధం ప్రారంభించారు. యుద్ధం చాలా ఘోరంగా జరిగింది. తండ్రులతో తనయులు, అన్నలతో తమ్ములు, మేనమామలతో అల్లుళ్ళు, బంధువులతో బంధువులు యిలా పోరాడసాగారు. వారి వద్ద వుంటున్న ఆయుధాలన్నీ అయిపోయేసరికి యిక అక్కడ దట్టంగా పెరిగివున్న ఎరకగడ్డిని వ్రేళ్ళతో పెకలించి తీసుకున్నారు. ఈ ఎరకగడ్డి కత్తికంటే పదునుగా వుంది. ఋషుల శాపకారణంగా పుట్టిన ముసలాన్ని నూరి సముద్రంలో కలిపినపుడు ఈ చూర్ణమే యీ ఎరుకగడ్డిగా మొలిచివున్న విషయం పాప మా యాదవులకు ఎలా తెలుస్తుంది? చూస్తూండగానే కాస్సేపట్లో యదువంశమంతా సర్వనాశనమైపోయింది. బలరామకృష్ణులు మాత్రం మిగిలారు.

ఈ దృశ్యాన్ని చూసి విసుగెత్తిపోయిన బలరాముడు చాలా దూరం వెళ్ళి ఒకచోట ధ్యానమగ్నుడైపోయాడు. తన యోగశక్తితో శరీరాన్ని త్యజించాడు. బలరాముడు తన స్థూలకాయాన్ని విసర్జించడాన్ని చూసి శ్రీకృష్ణుడు ప్రశాంతంగా ఒక అశ్వత్థ వృక్షం క్రింద ఆసీనుడై ధ్యానమగ్ను డయ్యాడు. అప్పుడు అటువైపుగా వెళుతున్న ఒక వేటగాడు శ్రీకృష్ణుని చరణాలను చూసి పక్షిగా భ్రమించి బాణంతో కొట్టాడు. ముస



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

లాన్ని పొడిచేశాక మిగిలిపోయిన లోహఖండం, దాన్ని మింగిన చేపనుండి గ్రహించిన జాలరి గావించిన బాణమే యిప్పుడు శ్రీకృష్ణుణ్ణి తాకింది! వేటగాడు పరిగెత్తుకుంటూ వెళ్ళి చూస్తే అక్కడ శ్రీకృష్ణుడు ధ్యానంలో వుండటం చూశాడు. తన తప్పిదానికి పశ్చాత్తాప పడి ఆతడు శ్రీకృష్ణుని పాదపద్మాలు గట్టిగా పట్టుకుని 'మహాత్మా! మహాపరాధం చేశాను. ఈ పాపాత్ముని మన్నించండి' అని కన్నీరు మున్నీరుతో విలపించసాగాడు.

అప్పుడు ప్రసన్నవదనంతో శ్రీకృష్ణుడు 'నాయనా బాధపడకు! నేను నీ పట్ల ప్రసన్నుడుగానే వున్నాను. నా కృపా కటాక్షంతో నీవు వైకుంఠం చేరుకుంటావు' అని అన్నాడు.

వేటుగాడు మూడుసార్లు శ్రీకృష్ణునికి ప్రదక్షిణంచేసి తన దారిన వెళ్ళిపోయాడు.

శ్రీకృష్ణుని రథసారథి దారుకుడు శ్రీహరిని వెదుక్కుంటూ వచ్చి తన స్వామి నేలపై పడివుండటం చూసి ముందు కురికాడు. శ్రీకృష్ణుడు ప్రశాంతంగా ఆతనితో 'దారుకా! ఎలాంటి ఆలోచనకూ యిప్పుడు అవధి లేదు. నీవు తక్షణం ద్వారకకు వెళ్ళు. బంధువు లందరికీ యాదవుల మరణాన్ని, బలరాముని నిర్యాణాన్ని తెలియచెయ్యి. నేను కూడా నా యీ స్థూలశరీరాన్ని అనతికాలంలో త్యజిస్తున్నాను. ఇకమీదట నువ్వూ, నీ బంధువు లెవరూ ద్వారకలో వుండకూడదు. నా ప్రస్థానానంతరం ద్వారక సముద్రంలో మునిగిపోతుంది. మీ రంతా ఇంద్రప్రస్థానికి వెళ్ళి అర్జునుడి ఆశ్రయంలో గడపండి' అన్నాడు.

దారుకుడు ఏం చెయ్యడానికి తోచక పెద్దగా విలపించసాగాడు. శ్రీకృష్ణుడికి ప్రదక్షిణ నమస్కారాలు చేసి విషణ్ణుడై ద్వారకకు బయలుదేరాడు.

కృష్ణావతార పరిసమాప్తి

బ్రహ్మదేవుడు రంగప్రవేశం చేశాడు. అలాగే శివుడు, ఇంద్రుడు ఇతర దేవతలూ వచ్చారు. మహావిష్ణువు అవతార సమాప్తిని వీక్షించటంకోసం వారు అక్కడ గుమిగూడారు. ఆయనను స్తోత్రం చెయ్యసాగారు. భక్తి ప్రపత్తులతో ఆయనకు పూలవర్షం కురిపించారు. మహావిష్ణువు కన్నులు మూసి



సమాధిలోకి వెళ్ళిపోయాడు. ఆయన వైకుంఠం ప్రవేశించాడు, కృష్ణరూపంతోనే. ఆ దివ్య రూపం భక్తుల ఏకాగ్రతకోసం నేటికీ లభ్యమౌతూనే వుంది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Krishna Avataram Part-II (Telugu) Rs.15.00
ISBN 81-7120-279-9
ISBN 81-7120-280-2



Sri Vidyabharathi Book Centre, Sringeri